అత్యాచారం కేసులో మునిరత్నకు ఊరట


మునిరత్న

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : అత్యాచారం, కొందరు యువతులు, మహిళలతో 'హనీట్రాప్' తెగించిన ఆరోపణలతో అరెస్టయిన మాజీ మంత్రి, రాజరాజేశ్వరినగర ఎమ్మెల్యే మునిరత్న (భాజపా)కు మంగళవారం బెయిలు మంజూరైంది. చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానంలో న్యాయమూర్తి సంతోశ్ గజానన భట్ ఆయనకు షరతులతో కూడిన బెయిలు మంజూరు చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. ఇదే కేసులో సహనిందితులు కిరణ కుమార్, లోహిత్ కుమార్, మంజునాథ్‌కు ఇప్పటికే న్యాయస్థానం బెయిలు మంజూరు చేసిన విషయం తెలిసిందే.

ఉన్నతన్యాయస్థానాన్ని ఆశ్రయించిన దర్శన్



బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : బెయిలు కోసం వేసుకున్న అర్జీని దిగువ న్యాయస్థానం తోసిపుచ్చడంతో నటుడు దర్శన్ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. చిత్రదుర్గకు చెందిన తన అభిమాని రేణుకాస్వామిని హత్య చేసిన కేసులో ఏ-2గా ఉన్న దర్శన్‌ను పోలీసులు అరెస్టు చేసి నాలుగు నెలలు దాటింది. సుదీర్ఘ విచారణ అనంతరం 57వ సీసీహెచ్ న్యాయస్థానం దర్శన్ బెయిలు అర్జీని సోమవారం తోసిపుచ్చింది. ఉన్నత న్యాయస్థానంలో ఇదే వారంలో అర్జీ విచారణకు వస్తుందని దర్శన్ తరఫు న్యాయవాది సీవీ నాగేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

మత్తులో.. బావమరిది హత్య

మైసూరు : మద్యం మత్తులో మనోజ్ (26) అనే యువకుడ్ని అతని బావ వినోద్ (30) హత్య చేశాడని పోలీసులు వివరించారు. పిరియాపట్టణ ఈడిగర వీధికి చెందిన వీరిద్దరూ మద్యం తాగుతున్న సమయంలో నగదు లావాదేవీలకు సంబంధించి గొడవ మొదలైంది. ఎక్కువ మద్యం తాగి మత్తులోకి జారుకున్న మనోజ్‌పై కత్తితో దాడి చేసి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన బాధితుడ్ని ఆసుపత్రికి తరలించే లోగా మరణించాడు.

ఉద్యోగాల పేరిట వంచన

గదగ, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని పలువురి నుంచి నగదు వసూలు చేసిన జనతాదళ్ నాయకుడు తిప్పేస్వామి, అతని ప్రధాన అనుచరులు అన్నదానేశ్వరి హిరేమఠ దంపతులు, మరో ముగ్గురిని గదగ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. వీరు 39 మంది నిరుద్యోగుల నుంచి రూ.3.30 కోట్ల నగదు వసూలు చేశారు. గత ఎన్నికల్లో హొసదుర్గ నియోజకవర్గం నుంచి తిప్పేస్వామి జనతాదళ్ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు.


అంతర్జాల మహా మాయాజాలం

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : రూ.1.5 కోట్ల నగదును వివిధ బ్యాంకు ఖాతాలకు జమ చేయించుకుని వంచనకు పాల్పడిన ఎనిమిది మందిని సీసీబీ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారని నగర పోలీసు కమిషనర్ దయానంద్ తెలిపారు. వీరిలో కొందరు యాక్సిక్ బ్యాంకు ఉద్యోగులు ఉన్నారని చెప్పారు. వీఐపీ ట్రేడింగ్ పేరిట ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసిన నిందితులు అందులో శ్రీమంతులు, వ్యాపారులు, ఉద్యోగుల పేర్లను చేర్చేవారు. తాము సూచించిన షేర్లలో మదుపు చేస్తే మంచి లాభం వస్తుందని నమ్మించేవారు. సూచించిన ఖాతాకు రూ.50 వేలు పంపిస్తే వచ్చిన లాభాన్ని మీకు ఇస్తామని నమ్మించేవారు. నగదు లభించిన అనంతరం షేర్లలో నష్టం వచ్చిందని చెప్పి తప్పించుకునేవారు. ఇప్పటి వరకు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా దర్యాప్తు చేయగా నిందితులు రూ.97 కోట్ల లావాదేవీలు చేశారని గుర్తించామని కమిషనర్ వివరించారు. వీరి వద్ద మదుపు చేసి మోసపోయిన వారు ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే మరిన్ని వివరాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నిందితుల్లో నలుగురు బెంగళూరు, మిగిలిన నలుగురు చిక్కమగళూరుకు చెందిన వారని గుర్తించారు. వారి నుంచి మరిన్ని వివరాలను రాబట్టేందుకు పోలీసులు విచారణను తీవ్రం చేశారు.

చిక్కమగళూరు: ఫేస్‌బుక్‌లో వచ్చిన ఒక పోస్టు చూసిన ఓ మహిళ కొందరి ఖాతాకు రూ.91 లక్షల నగదు బదిలీ చేసి మోసపోయింది. ఒక వాట్సప్ గ్రూపులో ఆమె చేరినప్పటి నుంచి షేర్లు, ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట వంచకులు పంపించిన సందేశాలను నమ్మి, వారు చెప్పిన బ్యాంకు ఖాతాలకు నగదు పంపించింది. తాను మోసపోయానని ఆలస్యంగా గుర్తించి చిక్కమగళూరు సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేసింది.

ఉప సమరోత్సాహం!

- 13న ఎన్నికల ఘట్టం
- 23న ఫలితాల వెల్లడి
- అభ్యర్థుల ఎంపిక షురూ


బసవరాజ బొమ్మై | హెచ్.డి.కుమారస్వామి | ఇ.తుకారాం | భరత్ బొమ్మై | సి.పి.యోగేశ్వర్ | బి.శ్రీరాములు

ఈనాడు, బెంగళూరు : లోక్‌సభ ఎన్నికల సందడి ముగిసి మూడు నాలుగు నెలలైనా కాక ముందే రాష్ట్రంలో మరోసారి ఎన్నికల సందడి మొదలైంది. దేశంలో పలు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ వేళాపట్టీని ప్రకటిస్తూనే.. పనిలో పనిగా కర్ణాటకలోని మూడు క్షేత్రాల ఉప ఎన్నికలకు ముహూర్తం ఖరారు చేసింది. మంగళవారం దిల్లీలో వెల్లడించిన వివరాల ప్రకారం రాష్ట్రంలో మూడు విధానసభ నియోజకవర్గాలకు నవంబరు 13న ఉప ఎన్నికలు నిర్వహిస్తారు. వీటి ఫలితాలు అదే నెల 23న వెల్లడిస్తారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కోసం పార్టీలింకా కసరత్తు కొనసాగిస్తుండగానే వేళా పట్టీ రానే వచ్చింది. ఈ ఎన్నికల వివరాలిలా ఉన్నాయి.

మిత్రుల పోరు

లోక్‌సభకు ఎన్నికైన కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి రాజీనామా చేసిన చెన్నపట్టణలో అభ్యర్థి ఎంపిక క్లిష్టంగా మారింది. ఎన్‌డీఏ భాగస్వామి అయిన జేడీఎస్‌కు గట్టి పట్టున్న కొయ్యబొమ్మల చెన్నపట్టణలో భాజపా, జేడీఎస్‌లు తమ అభ్యర్థినే బరిలో దింపాలని ప్రయత్నిస్తున్నాయి. ఓ వైపు కుమారస్వామి కుమారుడు నిఖిల్‌గౌడకు ఈసారైనా గెలుపు అందించాలని జేడీఎస్ నేతలు ఉత్సాహంతో ఉన్నారు. మరోవైపు పార్టీలకు అతీతంగా గెలుస్తూ సత్తా చాటిన భాజపా ఎమ్మెల్సీ సి.పి. యోగేశ్వర్‌ను ఎన్‌డీఏ అభ్యర్థిగా బరిలో దింపాలని భాజపా నేతలు యోచిస్తున్నారు. దిల్లీ పెద్దలకూ ఆయన పేరును సిఫార్సు చేశారు. పాత మైసూరు ప్రాంతంలో భాజపాకు కాస్తో కూస్తో కార్యకర్తలు మిగలాలంటే ఈ క్షేత్రంలో భాజపా అభ్యర్థిని గెలిపించాలని విపక్ష నేత ఆర్.అశోక్, భాజపా అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర ప్రయత్నిస్తున్నారు. తాను తాజా లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డీఏ అభ్యర్థి డాక్టర్ సి.ఎన్. మంజునాథ్ విజయానికి ఎంతగానో శ్రమించానని, విధానసభకు పోటీ చేసే అవకాశం భాజపా ఇవ్వకపోతే స్వతంత్రుడిగానైనా పోటీ చేస్తానని యోగేశ్వర్ ప్రకటించారు. మరో వైపు కార్యకర్తలతో పదేపదే సమావేశాలు నిర్వహించి కుమారుడిని బరిలో దింపేందుకు కుమారస్వామి ప్రయత్నిస్తూ తుది నిర్ణయం భాజపా అధిష్ఠానానికే వదిలేశారు.

● గత లోక్‌సభ ఎన్నికల్లో సోదరుడు డీకే సురేశ్ ఓటమితో కుంగిపోయిన ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఈ క్షేత్రంలో తానే అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు భావిస్తానని ప్రకటించారు. అధికారంలో ఉండి కూడా సోదరుడిని గెలిపించుకోలేని డీకే శివకుమార్ కనీసం ఉప ఎన్నికల్లోనైనా ఎన్‌డీఏ అభ్యర్థిని ఓడించి సత్తా చాటాలని చూస్తున్నారు. ఎన్‌డీఏ అభ్యర్థిని ప్రకటించిన తక్షణమే కాంగ్రెస్ నుంచి అనూహ్య అభ్యర్థి బరిలో దిగుతారని అంచనా వేస్తున్నారు.

ముచ్చటగా మూడింట!

- నియోజకవర్గాలు: శిగ్గావ్, చెన్నపట్టణ, సండూరు
- ఎన్నికల నోటిఫికేషన్ : అక్టోబరు 18
- నామినేషన్లకు చివరి తేదీ : అక్టోబరు 25
- నామినేషన్ల పరిశీలన : అక్టోబరు 28
- ఉపసంహరణకు చివరి తేదీ : అక్టోబరు 30
- ఎన్నికల తేదీ : నవంబరు 13
- ఓట్ల లెక్కింపు : నవంబరు 23

ఓటర్ల వివరాలు..

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
శిగ్గావ్	1,21,067	1,15,717	6	2,36,790
చెన్నపట్టణ	1,12,271	1,20,557	8	2,32,836
సండూరు	1,17,739	1,18,279	29	2,36,047

సండూరు దారెటు?

ఎస్‌టీ క్షేత్రంగా ఉన్న బళ్లారి జిల్లా సండూరు క్షేత్రం గత నాలుగు ఎన్నికల్లోనూ ఇ.తుకారాం విజయ కేతనం ఎగురవేస్తున్నారు. బళ్లారి లోక్‌సభ క్షేత్రం నుంచి గెలిచి రాజీనామా చేసిన సండూరులో ఆధిపత్యం కాంగ్రెస్ పార్టీదే. కాంగ్రెస్, భాజపాల మధ్య పోరు గడ్డగా పేరొందిన సండూరులో గెలుపు కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఇటీవల ఈ క్షేత్ర అభివృద్ధి కోసం రూ.400కోట్లను ప్రకటించిన ముఖ్యమంత్రి కళ్యాణ కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు మరింత సులువు చేయాలని చూస్తున్నారు. మరోవైపు భాజపా నుంచి మాజీ ఉపముఖ్యమంత్రి బి. శ్రీరాములు పోటీ చేస్తారని తెలుస్తోంది. కానీ విధానసభ ఎన్నికల్లో బి.నాగేంద్ర చేతిలో, లోక్‌సభ ఎన్నికల్లో తుకారాం చేతిలో ఓడిన శ్రీరాములు మళ్లీ పరాజయం పాలైతే రాజకీయ భవిష్యత్తు ఇక్కట్ల పాలవుతుందన్న భయంతో ఉన్నారు. ఈయన కాకుంటే కేఆర్‌పీపీ నుంచి ఓడిన అభ్యర్థి కె.ఎస్.దివాకర్, మాజీ ఎంపీ వై. దేవేంద్రప్ప పేర్లు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి కొత్త నేత బరిలో దిగే అవకాశముంది.

శిగ్గావ్‌లో ఎవరో?

హావేరి లోక్‌సభ క్షేత్రం నుంచి గెలిచి రాజీనామా చేసిన బసవరాజ బొమ్మై వారసుడు ఈ ఎన్నికల్లో బరిలో దిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వ్యాపారవేత్తగా రాణించిన భరత్ బొమ్మైకు టికెట్ ఇచ్చేందుకు అధిష్ఠానం అంగీకరించినట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే ఎస్.ఆర్.బొమ్మై కుటుంబం నుంచి మూడోతరం రాజకీయాల్లో అడుగుపెట్టినట్లే. 2008 నుంచి వరుసగా నాలుగుసార్లు గెలిచిన బసవరాజ బొమ్మై కుమారుడి పేరును ప్రస్తావించకున్నా అక్కడ నాయకత్వ కొరత కారణంగా భరత్ బొమ్మై పోటీ అనివార్యం కానుంది. కాంగ్రెస్ నేతల మధ్య సమన్వయం కొరతతో భాజపా గెలుపు నల్లేరుపై నడకగా మారిన ఈ క్షేత్రంలో ఈసారీ భాజపాకు గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటి వరకు ముస్లిం అభ్యర్థికే అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ ఈసారైనా లింగాయత్‌లకు అవకాశం ఇవ్వాలని జిల్లా నేతలు పట్టుబట్టారు. కాంగ్రెస్ నుంచి 19 మంది, భాజపా నుంచి దాదాపు 40 మంది ఆశావహులున్న ఈక్షేత్రంలో భాజపా నుంచి భరత్ బొమ్మైతో పాటు శ్రీకాంత్ దుండిగౌడ పేరు వినిపిస్తుండగా, కాంగ్రెస్ నుంచి సంజీవ్ నీవలగి పేరు వినిపిస్తోంది.

నేడు వేణుగోపాల్ రాక

● కాంగ్రెస్ వర్గాల అప్రమత్తం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బెంగళూరులో బుధవారం నిర్వహించే పార్లమెంట్ ప్రజాపద్దుల సమితి సమావేశంలో పాల్గొనేందుకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ దిల్లీ నుంచి ఉదయమే విచ్చేయనున్నారు. సమితి సమావేశంలో పాల్గొన్నాక పార్టీ నేతలతోనూ సమావేశమై చర్చిస్తారు. మైసూరు నగరాభివృద్ధి సంస్థ (ముడా) భూకుంభకోణం వెలుగులోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి మార్పుపై కాంగ్రెస్ పార్టీలో ఓవర్గం నేతలు అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ అంశంపై ఎవరూ రహస్య సమావేశాలు నిర్వహించరాదని అధిష్ఠానం హెచ్చరించిన విషయం తెలిసిందే. రాష్ట్ర రాజకీయాలు, పరిపాలన తదితర అంశాలపై చర్చించేందుకు అగ్ర నేతలతో సమావేశం కానున్నారు.

పదవికి మరిగౌడ రాజీనామా

మైసూరు, న్యూస్‌టుడే : మైసూరు అభివృద్ధి ప్రాధికార (ముడా) అధ్యక్షుడు కె.మరిగౌడ పదవికి రాజీనామా చేశారు. ముడాకు భూములు ఇచ్చిన వారికి 50:50 నిష్పత్తిలో ఇళ్ల స్థలాలను ఇచ్చే అంశంలో భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయని భాజపా ఆరోపించింది. అక్రమాలకు సంబంధించి దర్యాప్తునకు ప్రభుత్వం ఇప్పటికే విశ్రాంత అధికారి కెంపణ్ణ నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ముడా అధ్యక్ష స్థానానికి మరిగౌడ రాజీనామా చేయడంతో పాలన అధికారిని నియమించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

అక్రమాలకు 'సహకారం'

మండ్య, న్యూస్‌టుడే : మండ్య సహకార సంఘంలో కోట్లాది రూపాయల అక్రమాలు జరిగాయని మేలుకోటె ఎమ్మెల్యే దర్శన్ పుట్టణ్ణయ్య ఆరోపించారు. సహకార సంఘంలోని డైరెక్టర్లే తమ వారికి భారీ మొత్తంలో రుణాలు ఇచ్చారని, ఇప్పుడు వారు డీఫాల్టర్లుగా మారడంతో సంఘానికి నష్టాలు వచ్చాయని చెబుతున్నారని తెలిపారు. ఆయన మంగళవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, ఇచ్చిన రుణాలను వసూలు చేసేందుకు తక్షణమే చర్యలు చేపట్టేలా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.


ఐటీ, బీటీ కేంద్రాల మాన్యత టెక్‌పార్కు ముంగిట పోటెత్తుతున్న వాననీటి వరద


బెంగళూరు సెంట్రల్‌లో మోకాలిలోతు నీటిలో వెళుతున్న వాహనాలు

వరుణ.. విజృంభణ

- శుక్రవారం వరకు దంచుడే
- బెంగళూరుకు మహాముప్పు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : బంగాళాఖాతంలో అల్పపీడనం, అరేబియా సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం ఉదయం వరకు 11 జిల్లాల్లో ఆరంజ్ అలర్ట్ ప్రకటించారు. ఈవానలకు బెంగళూరు తడిచి ముద్దై, ఉక్కిరిబిక్కిరవుతోంది. దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడ, ఉడుపి, బెంగళూరు, బెంగళూరు గ్రామీణం, చిక్కమగళూరు, కొడగు, కోలారు, రామనగర, శివమొగ్గ, తుమకూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. చామరాజనగరలో ఎల్లో అలర్ట్ కొనసాగుతుండగా, నేడు, రేపు (బుధ, గురు) ఆరంజ్ అలర్ట్ కొనసాగుతుంది. చిక్కబళ్లాపుర, రామనగర, కోలారు, కొడగు, బెళగావి, ధార్వాడ, గదగ జిల్లాల్లో గురు, శుక్రవారాలకు ఎల్లో అలర్ట్‌ను ప్రకటించారు. హావేరి, హాసన జిల్లాల్లోనూ భారీవర్షాలు కొనసాగనున్నాయి. చామరాజనగర జిల్లా గుండ్లుపేట తాలూకా బేగూరు సమీపంలోని కమరహళ్లిలో చెరువు నిండి, గట్టు తెగింది. చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు చేరగా, పంపు సెట్లలో ఎక్కువ నీరు వస్తుందని రైతులు హర్షాన్ని వ్యక్తం చేశారు. బేగూరులో ఇద్దరి ఇళ్ల గోడలు, పైకప్పు కూలాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. నంజనగూడు తాలూకా దేవీరమ్మహళ్లి పరిధిలోని మల్లిగమ్మ అనే మహిళ ఇల్లు కూలిపోయింది. అంతకు ముందే ఇంట్లో ఉంటున్న ఏడుగురు బయటకు వచ్చి ఉండడంతో వారి ప్రాణాలు దక్కాయి. ఇంట్లోని నిత్యావసరాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు దెబ్బతిన్నాయి. హావేరి సమీపంలోని కనకాపుర గ్రామం వద్ద ఎగువ తుంగ కాలువ కట్ట తెగడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లోని పొలాల్లోకి నీరు చేరుకుంది. మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, వేరుసెనగ పంటలు దెబ్బతిన్నాయి. ఉడుపి, మంగళూరుల్లోని బీచ్‌లలోకి పర్యాటకుల ప్రవేశాన్ని తాత్కాలికంగా రద్దు చేశారు. కాలువలు, నదులకు సమీపంలో ఉంటున్న వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ఆయా జిల్లాల పాలన యంత్రాంగం ప్రకటించింది. వచ్చే సోమవారం వరకు ఇతర జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి డాక్టర్ ఎన్.పునియరసన్ తెలిపారు.

బెంగళూరు (మల్లేశ్వరం) : రాజధాని నగరాన్ని వానభయం పట్టుకుంది. సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో నగరంలో ఉష్ణోగ్రతలు 19 డిగ్రీలకు చేరుకుంది. నగర శివార్లలో ఉష్ణోగ్రతలు 17 డిగ్రీలుగా నమోదయ్యాయి. శుక్రవారం వరకు వర్షం ఇదే తరహాలో కొనసాగితే కనిష్ఠ ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలుగా నమోదయ్యే ప్రమాదం లేకపోలేదు. మధ్యాహ్నం కొన్ని ప్రాంతాల్లో వర్షం తెరిపి ఇచ్చినా సాయంత్రానికి మళ్లీ జోరందుకుంది. భారీ భవంతులపై నుంచి చూస్తే జల్లుల మధ్య నగరంపై మంచు దుప్పటి ఆవరించుకున్నట్లు కనిపించింది. హెణ్ణూరు రహదారిపై నడుము లోతులో నీరు నిలవడంతో పలు వాహనాలు ముందుకు వెళ్లకుండా మొరాయించాయి. ఇంటి నుంచే ఎక్కువ మంది తమకు కావలసిన ఆహార పదార్థాలను తెప్పించుకున్నారు. కాఫీ, టీ, బజ్జీలు, మసాలాపూరి విక్రయించే హోటళ్లు, దుకాణాల వద్ద రోజంతా రద్దీ కనిపించింది. బుధ, గురువారాల్లో విద్యాసంస్థలకు సెలవు ఇవ్వడంతో విద్యార్థులు ఇళ్లకే పరిమితమయ్యారు. మెజెస్టిక్, రైల్వేస్టేషన్, టోల్‌గేట్ల వద్ద వాహన రద్దీ ఎక్కువ కావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విధులకు హాజరయ్యే వారు బీఎంటీసీ, మెట్రోపై ఆధారపడడంతో అవి రద్దీగా తిరిగాయి.


రాజధాని నగరంపై మంచు దుప్పటి పరచుకుంటు..



బెంగళూరు నగర శివారు రింగ్‌రోడ్డుపై వెళుతున్న వాహనాలను ఛిద్రం చేసిన వృక్షం


బెంగళూరు శివార్లలోనూ రహదారుల మునక


దుస్సాహసం: నడుము లోతు నీటిలో వెళుతున్న వాహనం

మాదకద్రవ్యాలతో పెను నష్టం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బెంగళూరు, మైసూరు, హుబ్బళ్లి-ధార్వాడ్, మంగళూరు తదితర ప్రాంతాల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించినట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. బెంగళూరు విధానసౌధ బ్యాంక్వెట్ హాల్‌లో ఆరోగ్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖల్లో, ఎన్‌ఎస్‌ఎస్ తదితర సంస్థలు పొగాకు రహిత యువ చైతన్య కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు, యువతీ, యువకులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయించి ప్రసంగించారు. ప్రజాజాగృతితో ఎన్నో విజయాలు సాధించవచ్చని వివరించారు. 'నేను చదువుకునే రోజుల్లోనే సిగరేట్ వెలిగించే వాడిని. ఎమ్మెల్యే అయిన తరువాత దాన్ని విడిచిపెట్టా. నిజానికి విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. పొగాకు రహిత సమాజం కోసం అందరూ శ్రమిద్దాం. దాని వినియోగం వల్ల కలిగే నష్టాలు అందరూ తెలుసుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సమాచారం ప్రకారమే పొగాకు, ఇతర ఉత్పత్తులను వినియోగించడం వల్ల 13.50 లక్షల మంది ఏటా మృత్యువాత పడుతున్నారు' అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీష్, ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులు, అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

లారీ ఢీకొని ఇద్దరి దుర్మరణం

హుబ్బళ్లి: బెంగళూరు-పుణె రహదారిలో గోకుల గ్రామంలోని హనుమంత దేవాలయం వద్ద మంగళవారం ఉదయం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించారు. బెంగళూరుకు చెందిన గోపాలకృష్ణ ఉపాధ్యాయ (52), ధార్వాడకు చెందిన సదానంద దేవాడిగ (48)లను మృతులుగా గుర్తించారు. వీరు వెళుతున్న బైకును ఎదురుగా వచ్చిన భారీవాహనం ఒకటి ఢీకొని వెళ్లడంతో ప్రమాదం సంభవించింది. ప్రమాదంలో వీరి దేహాలు నుజ్జయ్యాయి.

'వాల్మీకి' ప్రగతికి నిధుల వరద

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : వాల్మీకి అభివృద్ధి మండలి చేపట్టే కార్యక్రమాలకు నిధులు విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. ఆయన మంగళవారం ఇక్కడ విధానసౌధలో సాంఘిక సంక్షేమశాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. నిధుల కొరత రాకుండా చూస్తామన్నారు. కొందరు వాల్మీకి పేరుతో నకిలీ కుల ధ్రువీకరణపత్రాలను పొందారని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజమైన వాల్మీకులకు కుల ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. మండలిలో రూ.89.63 కోట్ల అక్రమాలు జరిగాయని, అందులో రూ.5 కోట్ల నగదు, రూ.71.54 కోట్ల డిపాజిట్లు వసూలు చేశామని వివరించారు. నగదు వ్యవహారం న్యాయస్థానం విచారణలో ఉందన్నారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతిభవన్ మెట్లెక్కిన భాజపా

మంగళూరు, న్యూస్‌టుడే : హిందూ వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కర్ణాటక ప్రభుత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, హోం మంత్రికి ఫిర్యాదు చేశామని భాజపా రాష్ట్రాధ్యక్షుడు బీవై విజయేంద్ర తెలిపారు. తాజాగా పాత హుబ్బళ్లిలో పోలీసు ఠాణాపై దాడి చేసిన ముస్లిం నేతలు, కార్యకర్తలపై కేసులను రాష్ట్ర సర్కారు రద్దు చేసిందని, దీని వెనుక పెద్ద కుట్ర ఉందని ఆరోపించారు. విపక్ష నేత ఆర్.అశోక్, ఎమ్మెల్యే సునీల్‌కుమార్ తదితరులతో కలిసి దక్షిణ కన్నడ జిల్లా బంట్వాళలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పాత హుబ్బళ్లిలో నమోదైన కేసును ఇప్పటికే జాతీయ దర్యాప్తు దళం నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తూ ఈ నెల 25న హుబ్బళ్లిలో ధర్నా చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే ప్రజల ఇబ్బందులు రెట్టింపయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాల్మీకి కార్పొరేషన్, ముడా అక్రమాలతో పాటు, గ్యారంటీ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని ధ్వజమెత్తారు. యడియూరప్ప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రేరణా ట్రస్టుకు భూమి కేటాయించడంలో ఎటువంటి అక్రమాలు జరగలేదని న్యాయస్థానమే తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.


విలేకరుల సమావేశంలో విజయేంద్ర, ఆర్.అశోక్, సునీల్‌కుమార్ తదితరులు

'పునీత్' పేరిట మోసం

మండ్య, న్యూస్‌టుడే : నటుడు దివంగత పునీత్ రాజ్‌కుమార్ పేరిట రాష్ట్రస్థాయిలో యువతీ, యువకులకు పరుగు పోటీలను నిర్వహిస్తున్నామని అపరిచిత వ్యక్తి వంచనకు పాల్పడ్డాడని మళవళ్లి ఠాణాలో రాశిరాపు సేవా సమితి ఫిర్యాదు చేసింది. మొదటి బహుమతి రూ.5 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.4 లక్షలు, తృతీయ బహుమతి రూ.3 లక్షలు, నాల్గవ బహుమతి రూ.2 లక్షలు, ఐదో బహుమతి రూ.లక్ష ఇస్తామని ఒక గ్రూపులో ఒక పోస్టు పెట్టాడు. నవంబరు 20న పోటీలు ఉంటాయని ప్రకటించాడు. పోటీలో పాల్గొనేందుకు రూ.పది వేలు ప్రవేశ రుసుము నిర్ణయించి, బయానాగా రూ.3.5 వేలు చెల్లించాలని సూచించాడు. ఆ పోస్టరులోని నంబరుకు ఇప్పటికే పలువురు నగదు చెల్లించారు. అపరిచితులు పెట్టే ఇటువంటి పోస్టులతో అప్రమత్తంగా ఉండాలని మళవళ్లి ఠాణా పోలీసులు కోరారు.

వాన దెబ్బకు ముప్పుతిప్పలు



బెంగళూరు సెంట్రల్‌లో జలమయమైన రహదారి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం రాష్ట్ర రాజధాని బెంగళూరు నగరాన్ని కుదిపేసింది. ఉదయం తెలతెలవారకనే మొదలైన చినుకులు.. పొద్దుగూకినా సద్దుమణగలేదు. వివిధ ప్రాంతాల్లో వాతావరణం శాఖ అధికారులు 'ఎల్లో అలర్ట్' ప్రకటించారు. సోమవారం అర్ధరాత్రి నుంచే మొదలైన చినుకులు.. అనేక వీధులను ముంచెత్తాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి జనజీవనం స్తంభించింది. విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులపై వర్షం ప్రభావం పడింది. విద్యాలయాలకు విద్యార్థులు తడుస్తూనే వెళ్లారు. ఉద్యోగులు, కార్మికులు ఆలస్యంగా విధులకు హాజరయ్యారు. కీలకమైన 16 మార్గాల్లో సంచార రద్దీ (ట్రాఫిక్) నెలకొంది. రహదారులపై వాననీరు నిలిచిపోయిన క్రమంలో వాహనదారులు పడరాని పాట్లు పడ్డారు. అక్కడక్కడ చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. రింగ్ రోడ్డు నీటిమయమైంది. వాహనాలు గంటల తరబడి ఆగిపోయాయి. మాన్యతా టెక్‌పార్కు దారి మొత్తం పెద్ద వాగును తలపించింది. ఆ నీటి మధ్యనే ఐటీ ఉద్యోగులు ప్రయాణాలు సాగించారు. హెబ్బాళ్ రింగ్ రోడ్డు కూడలిలో సంచార రద్దీ అంచనాకందని రీతిలో వెన్నాడింది. బెంగళూరు సెంట్రల్‌లోని మెజెస్టిక్, హెడ్సన్ కూడలి, శాంతినగర, కేఆర్‌మార్కెట్‌తో పాటు ఐటీ, బీటీ సంస్థలు విస్తరించిన బెళ్లందూరు, సర్జాపుర, కోరమంగల, మడివాళ, బీటీఎం లేఔట్, జయనగర, వైట్‌ఫీల్డ్, కె.ఆర్.పురం, కల్యాణనగర విధానసౌధ, శివాజీనగర, ఫ్రేజర్‌టౌన్, జేసీనగర, మల్లేశ్వరం, బనశంకరి, విద్యారణ్యపుర, యలహంక, దాసరహళ్లిలో భారీ వర్షం కురిసింది. భవన నిర్మాణ పనులు ఎక్కడికక్కడ నిలిపివేశారు. కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది. బెంగళూరు పాలికె అధికారులు పలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో అనేక కష్టాలు తగ్గాయి. రహదారులపై నిలబడిన నీటిని బయటకు పంపేందుకు సిబ్బంది శ్రమించడం కనిపించింది. విరిగిపడిన చెట్లను, కొమ్మలను తొలగించి వాహనాల రాకపోకలకు ఆటంకాలు లేకుండా చేశారు. బెళ్లందూరు, సర్జాపుర రహదారుల్లో నీటి మడుగులు ఇబ్బంది పెట్టాయి. రాజకాలువల చుట్టు పక్కల ప్రాంతాల్లో ముప్పు ఎదురుకాకుండా పాలికె అధికారులు నిఘా వేశారు. ప్రహరీ దళాన్ని సిద్ధం చేశారు. మూడు రోజుల పాటు వానలు కొనసాగనున్న క్రమంలో పాలికె సహాయవాణి కేంద్రాలను 24 గంటలూ పనిచేసేలా ఆదేశాలిచ్చారు.



హెబ్బాళ్ నుంచి విమానాశ్రయానికి సంచరించే ఉపరితల వంతెనపై స్తంభించిన వాహనాలు



వానతాకిడికి హెబ్బాళ రింగ్‌రోడ్డులో స్తంభించిన వాహనాలు



రహదారిపై విరిగిపడిన కొమ్మలను తొలగిస్తున్న పాలికె సిబ్బంది



మాన్యతా టెక్ పార్కు రహదారి నీటిమయం

దారులన్నీ.. గోదారులే

బెంగళూరు (యలహంక): అంతర్జాతీయ విమానాశ్రయం రహదారి అధ్వానంగా మారింది. భారీ వర్షాలకు మార్గాలన్నీ వాగులను తలపిస్తున్నాయి. మోకాలు లోతు నీరు నిలబడటంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. విమానాశ్రయానికి సంచరించే దారిలోని హుణసుమారనహళ్లి రహదారిపై వాననీరు నిలిచిపోయింది. సర్వీసు రహదారుల్లో నడవలేని పరిస్థితి. హెబ్బాళ్ నుంచి విమానాశ్రయానికి దారితీసే ఉపరితల వంతెనపై కిలోమీటర్ల వరకు గంటల తరబడి వాహనాలు స్తంభించాయి. విమాన ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. మరో సారి యలహంక కోగిలు క్రాస్‌లో ఉన్న కేంద్రీయ విహార్ అపార్ట్‌మెంట్‌లోకి నీరు చేరింది. వాహనాలు మునిగిపోయాయి. అపార్ట్‌మెంట్ వాసులు బయటకు వచ్చేందుకు ఇబ్బందులు పడ్డారు. అక్కడ ప్రజలకు పాలకులు ఇస్తున్న హామీలు నేటికీ అమలులోకి రాలేదు. కురిసిన వర్షాలకు మళ్లీ కేంద్రీయ విహార్ అపార్ట్‌మెంట్‌లోకి నీరు ప్రవహించగా అటువైపు అధికారులు కన్నెత్తి చూడలేదు. అంతర్జాతీయ స్థాయిలో ఐటీ కంపెనీలు ఉన్న మాన్యతా టెక్ పార్కు రహదారులు వాగులు మారడంతో ఐటీ ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. పార్కుసమీపంలో ఉన్న రాజకాలువ పొంగి ప్రవహించింది. మూడు రోజుల పాటు భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. లోతట్టు ప్రదేశ నివాసులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.



చామరాజనగరలో వర్షానికి విరిగిపడిన పైకప్పు



హుణసుమారనహళ్లి రహదారిలో మోకాలు లోతులో నిలబడిన నీరు



యశ్వంతపుర - గూరగుంటపాళ్య మార్గమిలా..



కేంద్రీయ విహార్ అపార్ట్‌మెంట్ మరోసారి మునిగిందిలా..



మహాత్మాగాంధీ మార్గ్ కూడలిలో స్తంభించిన వాననీరు

రంగయ్యన దుర్గం జలాశయం భర్తీ



గేట్ల ద్వారా అదనపు నీటిని బయటకు వదలిన దృశ్యం



జలాశయానికి వాయనం సమర్పించి గంగ పూజ చేస్తున్న రాష్ట్ర వైన్ బోర్డు అధ్యక్షుడు యోగీశ్‌బాబు

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: మొళకాల్మూరు పట్టణ ప్రజలకు తాగునీరు అందించే లక్ష్యంతో తాలూకా గుండా ప్రవహించే చిన్నహగరి వాగుకు రంగయ్యన దుర్గం గ్రామం వద్ద నిర్మించిన జలాశయం నిండింది. ఎగువన కురుస్తున్న వర్షాలకు నీరు జలాశయంలోకి వచ్చి చేరుతోంది. దేవరాజ అరసు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1975లోనే జలాశయం నిర్మాణాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి కొనసాగిన పనులు 1999 వరకు పూర్తి కాలేదు. ఈ జలాశయం ఆనకట్ట పొడవు దాదాపు కి.మీ గలదు. 33 అడుగుల ఎత్తైన ఈ జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 0.50 టీఎంసీలు. 6,350 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందిస్తుంది. పలు గ్రామాలకు తాగునీటినీ సరఫరా చేస్తోంది. ఈ జలాశయం తొలిసారిగా 1999లో భర్తీ అయింది. తర్వాత 2010, 2022 సంవత్సరాల్లో నిండింది. నీటి నిల్వలు లభ్యత ఉన్నప్పుడు ఈ జలాశయం నుంచి మొళకాల్మూరు పట్టణ ప్రజలకు పైపుల గుండా తాగునీరు సరఫరా చేస్తున్నారు. వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న కుండపోత వర్షాలకు రంగయ్యన దుర్గం జలాశయం భర్తీ అయింది. జలాశయం నిండటంతో గేట్లను ఎత్తి వాగు గుండా అదనపు వరద నీటిని దిగువన ఉన్న వేదావతి నదికి వదులుతున్నారు. మంగళవారం రాష్ట్ర వైన్ బోర్డు అధ్యక్షుడు డా.యోగీశ్‌బాబు, పలువురు తాలూకా ప్రజలు జలాశయానికి గంగ పూజలు చేసి వాయనం సమర్పించారు.

విన్యాస పాఠాలు భళా

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : శిల్పకళ, విన్యాసాల రూపకల్పనలో ఆసక్తి ఉన్న యువత కోసం ప్రముఖ శిల్పకారుడు కల్యాణ్ రాథోడ్ బెంగళూరులో నిర్వహించిన కార్యశాలకు చక్కని స్పందన లభించింది. కోరమంగలలోని రోస్టియా ఆవరణలో 'వెన్ 90 డిగ్రీస్ ఈజ్ నాట్ ది రైట్ యాంగిల్?' పేరిట నిర్వహించిన కార్యశాలలో ఇంజినీరింగ్ విద్యార్థులు, డిజైనింగ్ రంగానికి చెందిన వృత్తినిపుణులు పాల్గొన్నారు. ప్రకృతిలో కనిపించే పలు దృశ్యాలను ఇతివృత్తంగా చేసుకుని విన్యాసాలను రూపొందించే విధానాలను ఆయన యువతకు బోధించారు. ఈ శిబిరం సోమవారం ముగిసింది.



కార్యశాలలో పాల్గొన్న యువతతో ఓ శిక్షకుడు

చెళ్లకెరలో కుండపోత

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: చెళ్లకెర తాలూకాలతో పాటు మొళకాల్మూరు, హిరియూరు, హొసదుర్గం, చిత్రదుర్గం తదితర తాలూకాల్లో సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కురిసిన కుండపోత వర్షాలకు పలు చోట్ల చెక్‌డ్యాం, చెరువులు భర్తీ అయ్యాయి. వందలాది ఎకరాల్లో సాగు చేసిన పంటలకు హాని జరిగిందన్నారు. కుండపోత వర్షాలకు సిరిగెర సమీపంలోని గౌడనకెరె, బుక్కరాయనకెరె, హొసకెరె చెరువులు, శాంతి వనం వద్ద ఉన్న చెక్‌డ్యాంలు నిండాయి. ఈ నేపథ్యంలో తరళబాళు మఠం పీఠాధిపతి శివమూర్తి శివాచార్య స్వామి పిల్లలతో కలిసి వరదనీటిలో సంచరించి సంతోషాన్ని పంచుకొన్నారు. మొళకాల్మూరు తాలూకా రాయాపురం గ్రామం వద్ద ఉన్న రెండు కాలనీలకు వరదనీరు ప్రవేశించడంతో పలు కుటుంబాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాలూకాలోని సోమేనహళ్లి, తుమకూర్లహళ్లి, తుప్పదక్కనహళ్లి, యరపోత, జోగేనహళ్లి, రాంపుర, సిద్ధయ్యనకోటే, గౌరసముద్ర, యర్రేనహళ్లి, హానగల్, కోనసాగర, కూనబేవు, గుండ్లూరు గ్రామాల్లో వందకు పైగా ఎకరాల్లో వేరుసెనగ, రాగులు, సజ్జలు, కందులు, 30 ఎకరాల్లో ఉద్యాన వన పంటలు వరదనీటికి కొట్టుకుపోయాయి.



శాంతివనం చెక్ డ్యాం భర్తీ కావడంతో పిల్లలతో కలిసి వరదనీటిలో సంచరించి సంతోషాన్ని పంచుకొన్న పీఠాధిపతి శివమూర్తి శివాచార్య స్వామి

వైభవంగా కల్మఠ దసరా మహోత్సవం



ఊరేగింపులో ఎమ్మెల్యే నాయక్, స్వామీజీలు



కలశాలతో తరలివచ్చిన మహిళలు


మాన్వి, న్యూస్‌టుడే : పట్టణంలోని ముక్తగుచ్ఛ బృహన్మఠ కల్మఠ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. స్థానిక చౌడేశ్వరి దేవాలయం వద్ద పూజలు చేసి దసరా ఉత్సవాన్ని నీలోగల్‌మఠం పంచాక్షరి శివాచార్య స్వామీజీ ప్రారంభించారు. కల్మఠం నుంచి రజితమూర్తి భువనేశ్వరి విగ్రహాన్ని పట్టణంలోని వివిధ కూడళ్ల మీదుగా ఊరేగించారు. బిచ్చాలి సంస్థానమఠం గజలక్ష్మి ఏనుగుపై బాలదేవిలను ఊరేగించారు. కుంభ కలశాలతో వేలాదిగా మహిళలు, యువతులు తరలివచ్చారు. విద్యార్థుల వేషధారణలు, స్తబ్ధ చిత్రాలు ఆకట్టుకున్నాయి. కోలాటం, డొళ్లు కుణిత, నందికోలు కుణిత, వీరగాసె నృత్యాలు ఆకర్షించాయి. ఎమ్మెల్యే హంపయ్యనాయక్, సర్వమత పెద్దలు, విరూపాక్ష పండితారాధ్య స్వామీజీ, అభినవ శాంతమల్లస్వామీజీ, సయ్యద్ సజ్జద్ మత్వాలే, రాజా రామచంద్రనాయక్, వివిధ పార్టీల ప్రముఖులు, సంఘ సంస్థల, శిక్షణ సంస్థల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, కల్మఠం భక్తులు పాల్గొన్నారు.

రంగశంకరలో కళాతరంగాలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని 'రంగశంకర' నాటకశాలలో గురువారం ప్రారంభమైన నాటకోత్సవాలు సోమవారం రాత్రితో ముగిశాయి. హొన్ను మణ్ణిన ఆట, దస్తానే అశోక్ ఓ అక్బర్ హిందూస్తానీ, ది ఫార్ పోస్ట్, మెహఫిల్ తదితర నాటకాలు, కార్యక్రమాలకు ప్రేక్షకుల నుంచి చక్కని స్పందన లభించింది. అరగంట నుంచి రెండు గంటల నిడివి ఉన్న కార్యక్రమాలలో దేశంలోని ప్రముఖ కళాకారులు పాల్గొనగా, ప్రముఖ దర్శకులు ఆయా నాటకాలకు దర్శకత్వం వహించారు.



'హొన్ను మణ్ణిన ఆట' ప్రదర్శనలో సన్నివేశం



ప్రదర్శనలో రత్నా పాఠక్ షా

సిద్ధు రాజీనామాకు ఈశ్వరప్ప పట్టు

మైసూరు, న్యూస్‌టుడే : నాపై ఆరోపణలు వస్తే తక్షణమే పదవికి రాజీనామా చేసి, విచారణకు హాజరయ్యానని మాజీ ఉప ముఖ్యమంత్రి కేఎస్ ఈశ్వరప్ప గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వెంటనే పదవికి రాజీనామా చేసి లోకాయుక్త ముందు విచారణకు హాజరు కావాలని హితవు పలికారు. ఆయన మైసూరులో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రిగా అధికారంలో ఉంటే, అధికారులు విచారణ చేయడం సాధ్యం కాదన్నారు. హుబ్బళ్లిలో 2022లో జరిగిన గొడవలకు సంబంధించి కేసుల ఉపసంహరణ సరికాదన్నారు. ఒక వర్గానికి చెందిన వారిని మెప్పిస్తూ వెళితే చాముండేశ్వరి, సవదత్తి యల్లమ్మ మిమ్మల్ని క్షమించరని వ్యాఖ్యానించారు. సంఘ పరివార్‌ను విమర్శించడమే లక్ష్యంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేస్తున్న వ్యాఖ్యలు సరికాదన్నారు. సంగొళ్లి రాయణ్ణ, చెన్నమ్మ బ్రిగేడ్‌ను తిరిగి ప్రారంభించాలని ఒత్తిళ్లు వస్తున్నాయని తెలిపారు. బాగలకోటెలో మృత్యుంజయ స్వామితో కలిసి చర్చించి, సమావేశాన్ని నిర్వహించిన అనంతరం బ్రిగేడ్‌ను ప్రారంభించే అంశాన్ని పరిశీలిస్తానని తెలిపారు.

మతమార్పిడికి ప్రయత్నం

కలబురగి: ఈఎస్ఐ ఆసుపత్రిలో రోగులను క్రైస్తవ మతానికి మార్చేందుకు ప్రయత్నిస్తున్న వైద్య విద్యార్థి హినో డాలీచాన్‌పై కలబురగి నగర ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కేరళకు చెందిన హినో కరపత్రాలు, బైబిల్ తదితరాలను పంచుతూ, ప్రార్థనలు చేసుకోవాలని రోగులు, వారి బంధువులకు చెప్పేవాడు. ఔషధాలు, సూదిమందుతో రోగాలు తగ్గవని బోధించేవాడు. రోగులను క్రైస్తవ ధర్మంలోకి మారాలంటూ కరపత్రాలను పంచుతున్న వీడియోలు తీసి, హిందూ సంఘాలకు చెందిన కార్యకర్తలు అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

విషపురుగులు..రంగనాథునికి ప్రీతిపాత్రులు



గంగ పూజకు ఊరేగింపుగా బయలుదేరిన రంగనాథస్వామి ఉత్సవ మూర్తులు



రంగనాథ స్వామి దేవాలయం

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: హొసదుర్గం తాలూకా హారనకణివే వద్ద నెలకొన్న రంగనాథ స్వామికి పాములు, తేళ్లు, మండ్రగబ్బలు, జెర్రెలు, ఇతర విష జంతువులు ఎంతో ప్రియమైనవి. ఇదెక్కడి భక్తి అనుకుంటున్నారా.. ఇది నిజం నమ్మండి.. విశేషమేమిటంటే ఇక్కడకు వచ్చే భక్తులు వాటినే స్వామికి అప్పజెప్పి మొక్కులు తీర్చుకొంటారు. విష జంతువులను ఎలా స్వామి వారికి మొక్కుబడిగా చెల్లించుకోగలరా అని ఆశ్చర్యపోతున్నారా. ప్రాణం ఉన్న విష జంతువులు కాదు లెండి.. వెండి, పంచలోహాలతో తయారు చేసిన ప్రతిమలను స్వామికి చెల్లించి తమ మొక్కులను తీర్చుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. ఏటా విజయ దశమి పర్వదినం తర్వాత రోజుల్లో వార్షిక తిరునాళ్లు నిర్వహిస్తారు. అందులో భాగంగా సోమవారం రంగనాథ స్వామిని ఊరేగింపుగా సమీపంలోని వాణివిలాస్ జలాశయం వెనుక జలాల వద్దకు తీసుకెళ్లి గంగపూజలను నిర్వహించారు. పూల పల్లకిలో దేవాలయం వద్దకు తరలించారు. అక్కడ ప్రత్యేక ప్రత్యేక పూజలను నిర్వహించారు. లోహంతో తయారు చేసిన విష జంతువులను సమర్పించారు. జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న కాడుగొల్ల (యాదవ) సామాజిక వర్గం ప్రజల ఆరాధ్య దైవం హారానకణివే రంగనాథ స్వామి. చిత్రదుర్గం, తుమకూరు, దావణగెరె, శివమొగ్గ, బళ్లారి, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాల్లోని ఈ సామాజిక వర్గం ప్రజలు పెద్ద ఎత్తున తిరునాళ్లలో పాల్గొని మొక్కులను చెల్లించుకుంటారు. జిల్లాలో పలువురు గృహాల వద్ద పాములు, తేళ్లు, మండ్రగబ్బలు., జర్రెలు వంటి విష జంతువులు తారసపడితే, వెంటనే ప్రజలు ఇక్కడి రంగనాథ స్వామికి మొక్కుబడి కట్టుకొని వచ్చి పంచలోహం లేక వెండితో తయారు చేసిన ప్రతిమలను సమర్పించి పూజల్లో పాల్గొంటారు. ఇక్కడ దేవాలయం రాతి స్తంభాలపైనా తేళ్లు, జర్రెలు, పాములు చిత్రాలను చెక్కారు. తిరునాళ్ల సందర్భంలో వేలాది మంది భక్తులు దేవాలయాన్ని సందర్శిస్తున్నారు. హిరియూరు హొసదుర్గం రహదారిలో ఆలయం ఉండటంతో ఇక్కడకు సమీపంలోని వాణి విలాస్ జలాశయాన్ని సందర్శిస్తున్నారు.



దేవాలయం రాతి స్తంభంపై చెక్కిన జెర్రె (సెంటిపాడ్) చిత్రం

జన్యు ఆధారిత పరీక్షలతో స్పష్టంగా రోగ నిర్ధారణ

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : జన్యు ఆధారిత పరీక్షలతో సమగ్ర రోగ నిర్ధారణ చేసే ఇన్‌ఫెక్స్న్ (infexn)ను అందుబాటులోకి తీసుకు వచ్చామని హేస్టాక్ అనలిటిక్స్ సంస్థ సహ వ్యవస్థాపకుడు అనిర్బవ్ ఛటర్జీ వెల్లడించారు. ఒకే పరీక్షతో శరీరంలోని బ్యాక్టీరియా, ఫంగస్, ఆర్‌ఎన్‌ఏ వైరల్ ఇన్‌ఫెక్షన్లను త్వరిత గతిన గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆయన మంగళవారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో సంస్థ ప్రతినిధి దాస్ గుప్తా కపూర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ నెక్ట్స్ జనరేషన్ సీక్వెన్సింగ్ విధానంలోనే పలు దేశాలు రోగనిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నాయని చెప్పారు.

ఆరోగ్యశాస్త్రం.. ఓ విజ్ఞాన సాగరం



కలాంకు నివాళులు అర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



మానవదేహంలోని అవయవాలపై వివరిస్తున్న నర్సింగ్ విద్యార్థిని

సింధనూరు, న్యూస్‌టుడే: [illegible]

పక్కా గృహాలకు దరఖాస్తుల ఆహ్వానం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి జిల్లా మహిళా-శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దళిత వర్గాల ఉప పథకం కింద మాజీ దేవదాసి మహిళలకు పక్కాగృహాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారి తెలి పారు. దేవదాసీ పునరావాస పథకం బళ్లారి జిల్లా నగర ప్రదేశాల్లో 10 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షలు, గ్రామీణ ప్రదేశంలో 22 మంది లబ్ధిదారులకు రూ.38.50లక్షల సహాయ ధనం అందజేస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల మాజీ దేవదాసి మహిళలకు ఇంటి స్థలమున్న వారు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను ఈ నెల 30లోపు సమర్పించాలని కోరారు. దరఖాస్తులతో జాతి, ఆదాయ కులధ్రువీక రణ పత్రాలు, ఓటు గుర్తింపు కార్డు, రేషన్‌కార్డు, నాలుగు చిత్రాలు, ఇంటి స్థలం ఉన్న వివరాలు ఆధా ర్‌కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, చరవాణి సంఖ్య తదితర వాటిని జత చేయాలన్నారు.

భక్తిశ్రద్ధలతో ద్యావమ్మదేవి రథోత్సవం



కురుగోడు తాలూకా దాసాపుర గ్రామ ప్రజలు ఆది దేవత ద్యావమ్మదేవి రథోత్సవం సోమవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మకు అభిషేకం చేసి, అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. దాసాపుర చుట్టుపక్కల గ్రామాలైన వంబిగేరి, సిరిగేరి, సిద్దరాంపుర, ముద్దటనూరు, నడివి, క్యాదిగెహాళ, గెణికె హాళ, హొస గెణికెహాళ తదితర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకు న్నారు. సిరిగేరి పోలీసులు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. - న్యూస్‌టుడే, బళ్లారి

రేపు వాల్మీకి జయంత్యుత్సవం

హొసపేటె, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈనెల 17న వాల్మీకి జయంత్యుత్సవాన్ని ఘనంగా ఆచరిస్తామని నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని భువనేశ్వరి నగరలో ఉన్న వాల్మీకి కల్యాణ మంటపంలో జరిగే కార్యక్రమాన్ని జిల్లా బాధ్యమంత్రి జమీర్ అహమ్మద్ ఖాన్ ప్రారంభిస్తారు. బళ్లారి ఎంపీ ఇ.తుకారాం, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, వాల్మీకి నాయక సమాజ ప్రముఖులు పాల్గొంటారు. రాష్ట్ర అగ్నిమాపక విభాగం డీఐ జీపీ రవిచెన్నణ్ణనవర్ ప్రత్యేక ఉపన్యాసం చేస్తారు.


28న నిధి ఆప్కె నికట్ అభియాన్

బళ్లారి, న్యూస్‌టుడే: కార్మిక భవిష్య సంస్థ, బళ్లారి ప్రాదేశిక శాఖ కార్యాలయం భవిష్యనిధి ఆధ్వర్యంలో ఈ నెల 28న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు బళ్లారి ప్రాదేశిక భవిష్యనిధి కార్యాలయంలో నిధి ఆప్కె నికట్ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు ప్రాదేశిక కమిషనర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. కార్మి కులు, పింఛనుదారులు, ఉద్యోగులు సమస్యలను పరిష్కారం కోసం ఆప్కె నిక ట్‌లో పాల్గొని విజ్ఞప్తులు సమర్పించి పరిష్కరించుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం అధికారులను సంప్రదించాలన్నారు.

మర్లానహళ్లికి ఉన్నత పాఠశాల మంజూరు

కారటగి, న్యూస్‌టుడే: తాలూకాలోని మర్లానహళ్లి గ్రామానికి ఉన్నత పాఠ శాల మంజూరైంది. ప్రస్తుతం ఎనిమిదో తరగతి వరకు ఉన్న గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తొమ్మిదో తరగతి ప్రారంభం కానుంది. ఇక్కడి విద్యార్థులు తొమ్మిదో తరగతి చదువు కోసం కార టగి వెళ్లాల్సి వస్తోంది. మర్లానహళ్లికి ఉన్నత పాఠశాల మంజూరవడంతో మారి క్యాంపు, యరడోణ కింది క్యాంపు, రవి నగర్, జూరటగి, జూరటగి క్యాంపు గ్రామాల విద్యార్థులకు అనుకూలం అవుతుందని గ్రామస్థులు తెలిపారు.

యువకుల అదృశ్యంపై ఫిర్యాదు



లక్ష్మణ



కార్తీక

బళ్లారి, న్యూస్‌టుడే: సండూరు తాలూకా సుబ్రాయనహళ్లి గ్రామానికి చెందిన లక్ష్మణ(23) అనే యువకుడు అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు సండూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. లక్ష్మణ సండూరు తాలూకా లోని ఓ కంపెనీలో పనిచేస్తున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పలు చోట్ల గాలించినా ఆచూకీ తెలియరాలేదు. తెలిసిన వారు సండూరు పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

బళ్లారి: సండూరు పట్టణం ఆశ్రయ కాలనీలో నివాసం ఉంటున్న కార్తీక(19) అనే యువకుడు అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు సండూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్తీక జిందాల్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పలుచోట్ల గాలించినా ఆచూకీ తెలియరాలేదు. తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న ఏఐడీఎస్‌వో విద్యార్థి సంఘం నేతలు, విద్యార్థులు

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలపై దాడిని ఖండిస్తూ దావణగెరె బంద్‌కు మద్దతుగా ఏఐడీఎస్‌వో నేతృత్వంలో మంగళవారం బళ్లారి నగరంలో ఆందోళన నిర్వహించారు. ఏఐడీఎస్‌వో జిల్లా అధ్యక్షుడు ఈరణ్ణ నేతృత్వంలో సభ్యులు, శాంతి, ఉమా, ప్రమోద్, నిహారిక, నందిత, రేణుక, తిప్పేశ్ పలువురు విద్యార్థులు తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి, డిమాండ్లతో కూడిన వినతిపత్రం అధికారికి అందజేసి వివరించారు. యు.బి.డి.టి కళాశాలలో 50 శాతం కంటే ఎక్కువ రుసుములు తీసుకోవడాన్ని రద్దు చేయాలి. తీసుకున్న రుసుములను వెనక్కి ఇవ్వాలన్నారు.. నగరంలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ప్రారంభించారు. బెళగావి విశ్వేశ్వరయ్య విశ్వవిద్యాలయం పరిధిలోకి వచ్చే ఇంజినీరింగ్ నిధులు విడుదల చేసి కళాశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

గ్రామీణ కళలను కాపాడాలి



మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి. గ్రామీణ ప్రాంత కళలైన బయలాట, నాటకాలు, సుగమ సంగీతం, తదితర కళలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహిస్తూ కాపాడాలని ప్రముఖ కళాకారుడు ముద్దటనూరు తిప్పే స్వామి కోరారు. కన్నడ సంస్కృతి శాఖ బెంగళూరు, వద్దట్టి రంగ బసవేశ్వరి కళా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో తాలూకా బాదనహట్టి గ్రామంలో ఉడలసమ్మ దేవస్థానంలో ఏర్పాటు చేసిన రంగత్సోవాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేడు యువతీ, యువకులు చరవాణి, సినిమాల మోజులో పడి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే కళలను మరిచిపోకుండా వాటిని ప్రోత్సహించాలన్నారు. రంగస్థలంతో మన సంస్కృతి, సంప్రదాయాలతో ఒత్తిడి నుంచి విముక్తి లభిస్తుందన్నారు. గ్రామ పంచాయతీ అధ్యక్షులు కరిబేడర కరెణ్ణ, హులగయ్య నాయక్, కరణ్ణ, కరిబసప్ప, హులుగప్ప, బుడ్డప్ప, కరిబసవనగౌడ, అంజినప్ప పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, బళ్లారి

శ్రీరామనగర్‌లో అబ్దుల్ కలాం జయంతి



మొక్క నాటి జయంతిని ఆచరిస్తున్న సభ్యులు

శ్రీరామనగర్: శ్రీరామనగర్‌లోని బొబ్బా రామచంద్రరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక క్లీన్ అండ్ గ్రీన్ ఫోర్స్ సభ్యులు మంగళవారం మొక్క నాటి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఆచరించారు. తాలూకా పంచాయతీ మాజీ అధ్యక్షుడు మహ్మద్ రఫీ, రాము పవార్, సుమంగళ, సిద్దాపుర రఫీ, శరణప్ప, లింగరాజ, విద్యార్థిని ఆర్యా, క్లీన్ అండ్ గ్రీన్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం		
పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు		
15-10-2024 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1631.95	1614.11
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	45,287	1125
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	45,891	9134
నీటి నిల్వ (టి.ఎం.సి)	101.578	46.336
గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు)	వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు	

అసలుకు ఎసరు.. నకిలీల జోరు

◆ 2308 గుర్తింపు కార్డుల తొలగింపు ◆ జిల్లాలో మొత్తం కార్మికులు 62,093 మంది



కార్మిక శాఖ కార్యాలయం

బళ్లారి, న్యూస్‌టుడే: కట్టడ నిర్మాణ కార్మికుల పేరుతో గుర్తింపు కార్డులు పొంది...ప్రభుత్వాల నుంచి విడుదల అవుతున్న పథకాల లబ్ధిపొందు తున్న నకిలీ కార్మికుల గుర్తింపు కార్డులు తొలగిస్తున్నారు. నేటి వరకు జిల్లాలో 2,308 నకిలీ గుర్తింపు కార్డులను తొలగించారు. మిగిలిన వాటిని గుర్తించ డానికి కార్మికశాఖాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. కట్టడ, ఇతర నిర్మాణ కార్మికులు కాక పోయినా.. కార్మిక శాఖ నుంచి వచ్చే పిల్లలకు సౌకర్యాలు పొంద డానికి కొందరు నకిలీ గుర్తింపు కార్డులు పొందారు. ఫలితంగా నిజమైన కట్టడ, ఇతర నిర్మాణ కార్మికుల పిల్లలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. దీనిపై నిజ మైన కార్మికులు కార్మిక శాఖాధికారులకు ఫిర్యాదులు చేయడంతో నకిలీ గుర్తింపు కార్డులపై ప్రత్యేక నిఘా పెట్టారు. శాఖ వారీగా ప్రచారం నకిలీ కార్డుల దందాపై ఆయా సంస్థలు చేస్తున్న ఆరోపణలను కార్మికశాఖాధికారులు తీవ్రంగా పరిగణించారు. కట్టడ కార్మికులు, ఇతర నిర్మాణ కార్మికులు కాకుండా గుర్తింపు కార్డులను పొందిన వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అప్పగించాలని గతేడాది వివిధశాఖల వారీగా ప్రచారం ప్రారంభించింది. నకిలీ గుర్తింపు కార్డులు పొందిన వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్డులను కార్యాలయంలో అప్పగించారు. మిగిలిన వాటిపై అధికారులు దృష్టి పెట్టారు. ఏటా నవీకరణ(రెన్యువల్) చేసే సందర్భంలో నకిలీ కార్డులను గుర్తించి చిరునామాకు వెళ్లి పరిశీలించి నేటి వరకు మొత్తం 2,308 కార్డులను తొలగించారు.



కార్మికులకు గుర్తింపు కార్డు అందజేస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తదితరులు

నవీకరణ తప్పనిసరి

కార్మికులు ఏటా తమ గుర్తింపు కార్డులను నవీకరణ చేసుకోవాలి. ఏడా దిలో కనీసం 90 రోజులు కట్టడ నిర్మాణ, ఇతర నిర్మాణ పనులు చేసి ఉండాలి. చేసిన పనులకు భవన యజమాని నుంచి కూలి పొందినట్లు పత్రాలు సమర్పించాలి. ఆ తర్వాత కార్డు నవీకరణ చేస్తారు. లేకుంటే గుర్తింపు కార్డు రద్దు చేస్తున్నారు.

ఒక కార్డు..20 రకాల ప్రయోజనాలు

కార్మిక శాఖ సుమారు 20 రకాల నిర్మాణ కార్మికుల ప్రయో జనాల కోసం వారికి అనేక సౌకర్యాలు కల్పిస్తోంది. శస్త్రచి కిత్స చేయించుకున్న కార్మికుల ఆర్థిక సాయం, పిల్లల విద్యా ప్రోత్సాహకం, ల్యాప్‌టాప్‌ల వితరణ, వివాహానికి సహాయ ధనం, పనిచేస్తున్న సమయంలో ప్రమాదంతో గాయపడటం, దివ్యాంగులుగా మారడం, మృతిచెందితే నష్టపరిహారంతో వారి జీవితానికి సామాజిక భద్రతలను కల్పించడం వంటివి కార్మిక శాఖ చేస్తోంది.

ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపకల్పన

గతంలో కట్టడ నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులు గుర్తింపు కార్డు ల కోసం సేవాసింధు పోర్టల్ రిజిస్ట్రేషన్ ద్వారా దరఖాస్తులు చేసు కొనే వారు. ఈ పద్ధతిలో ఎక్కువ మంది నకిలీ గుర్తింపు కార్డులు పొందారు. ప్రస్తుతం కార్మిక శాఖ ఏదాది క్రితం సాఫ్ట్‌వేర్ సిద్ధం చేసింది. దీని ద్వారా రిజిస్ట్రేషన్లు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఏవ రైనా తప్పుడు సమాచారంతో దరఖాస్తు చేస్తే డేటాను గుర్తించి బ్లాక్ చేస్తోందని అధికారి తెలిపారు. ఈ సాఫ్ట్‌వేర్‌తో నకిలీ గుర్తింపు కార్డులు పొందే వారిని గుర్తించడానికి అనుకూలంగా మారింది.

సిరుగుప్ప తాలూకాలో అధికం

బళ్లారి జిల్లాలో మొత్తం 62,093 మంది కట్టడ నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులు గుర్తింపు కార్డులు పొందారు. సిరుగుప్ప తాలూకాలో అత్యధికంగా 1278 మంది నకిలీ గుర్తింపు కార్డులు పొందినట్లు గుర్తించి వాటిని తొలగించారు. రామన గర్‌లో 1137 నకిలీ కార్డులను గుర్తించారు. బళ్లారి రెండో విభాగంలో 437, విభాగం-1లో 414 నకిలీ కార్డులను గుర్తించి తొలగించినట్లు కార్మికశాఖాధికారులు తెలియజేస్తున్నారు. మరిన్ని కార్డులు తనిఖీల్లో వెలుగు చూశాయని చెబుతున్నారు.

పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు



నకిలీ పత్రాలు సమర్పించి గుర్తింపు కార్డులను పొందిన వారిని చిరునామాలను తాలూకా స్థాయి అధికారుల పరిశీలించి వారి నిజంగానే కట్టడ, ఇతర నిర్మాణ కార్మికులుగా పని చేస్తు న్నారా. ఏదాదిలో 90 రోజులు పని చేస్తున్నారా? లేదా?అని కూడా పరిశీ లించి నకిలీ అని తేలితే తక్షణమే ఇలాంటి కార్డులను గుర్తించి తొలగించి కార్మిక శాఖ నుంచి ఎలాంటి సౌక ర్యాలు పొందకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇది ఒక రోజుతో పని కాదు. ఏదాదిలో 365 రోజులు తమ కార్మి కశాఖాధికారులు, సిబ్బంది, పరిశీలిస్తారు. జిల్లాలో నేటి వరకు 2308 నకిలీ గుర్తింపు కార్డులను తొలగించాం.

- సిద్ధప్ప, కార్మికశాఖాధికారి, బళ్లారి జిల్లా

కంప్లిలో అబ్దుల్ కలాం జయంతి



కంప్లిలో విజ్ఞాన ఉపాధ్యాయులకు సన్మానం



జయంతిలో పాల్గొన్న విద్యార్థినులు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి మదర్ థెరిసా బాలికల పీయూ కళాశాల, వినూత్న డిగ్రీ కళాశాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ట్రస్టు మంగళవారం అబ్దుల్ కలాం జయంతి (అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం) నిర్వహించింది. కలాం చిత్రపటానికి పూలమాల వేసి పూజలు జరిపారు. కళాశాల ప్రిన్సిపల్ మహాబలేశ్, విజ్ఞాన ఉపాధ్యాయులు నజీర్ సాబ్, బి.వసంత కుమార్, సిద్ధలింగేశ్వర మాట్లాడుతూ విద్యార్థులు మానవతా విలువలు పెంపొందించుకోవాలి. లక్ష్య సాధనలో అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలంటూ ఆయన జీవితం గురించి క్లుప్తంగా వివరించారు. వివిధ పాఠశాలల విజ్ఞాన ఉపాధ్యాయులను సత్కరించారు. ట్రస్టు అధ్యక్షుడు బడిగేర జిలాన్ సాబ్, ఉపాధ్యక్షుడు రసూల్, ఉపాధ్యాయులు లక్ష్మణ, విష్ణు, డాక్టర్ రహమాన్, డాక్టర్ సునీల్, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉదాసీనతపై లోకాయుక్త ఆగ్రహం



నగరసభ అధికారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న లోకాయుక్త అధికారులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: నగరసభ పరిధిలో ప్రజల సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై లోకాయుక్త సీఐ సంగమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయ ఆవరణలో మంగళవారం లోకాయుక్త అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించగా నరగసభకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి. ఫారం నెం-3, తాగునీరు, మురుగు కాల్వలు, విద్యుత్తు దీపాలు, తదితర ఫిర్యాదులు అందించారు. నగరసభ అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, కార్యాలయానికి వెళ్లినా స్పందించడం లేదని ఆరోపించారు. లోకాయుక్త సీఐ సంగమేశ్ స్పందిస్తూ తరచూ నగరసభలో పనులు కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ఉన్నది ప్రజల సమస్యలు పరిష్కరించడానికే.. మీరు ప్రజలను ఇబ్బందులు పెడితే ఎలా, వచ్చిన అర్జిలను పరిశీలించి పరిష్కరించాలి, లేక పోతే కారణాలు తెలియపర్చాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ, ప్రజాపనులు తదితర శాఖలపై వినతులు అందించారు. తహసీల్దార్ విశ్వనాథ్, నగరసభ కమిషనర్ గురుప్రసాద్, గ్రేడ్-2 తహసీల్దార్ సత్యమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నవభారత నిర్మాణానికి శ్రమించాలి

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో వక్తలు



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఉపాధ్యక్షురాలు లోకేశ్వరి, ప్రధాన ఆచార్యులు డా.సతీష్ హిరేమఠ్ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: నవ భారతదేశం నిర్మాణం భావి గురువులపై ఉంది. గురువులు సమాజంలో సామరస్యం కోసం శ్రమించాలని బళ్లారి కొట్టూరు శిక్షణ మహావిద్యాలయం ప్రధాన ఆచార్యుడు డా.సతీష్ హిరేమఠ్ విద్యార్థులకు సూచించారు. బళ్లారి కొట్టూరు శిక్షణ మహావిద్యాలయం, బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో బళ్లారి తాలూకా చెళ్లగుర్కి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్.ఎస్.ఎస్. శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిత్యం నాలుగు గోడల మధ్య చదువులే కాదు..సమాజంలో పరిస్థితులను తెలుసుకోవడం..నాయకత్వ లక్షణాలను పెంచుకోవడానికి ఎన్.ఎస్.ఎస్. శిబిరాలు ఉపయోగపడుతాయన్నారు. వారం రోజులపాటు జరిగే ఎన్.ఎస్.ఎస్. శిబిరంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు బాల్య వివాహాలు, బాలకార్మిక పద్ధతి వంటి విషయాలను వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన చెళ్లగుర్కి గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షురాలు లోకేశ్వరి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. జాతీయ సేవా శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు చెళ్లగుర్కి ఎర్రితాత మఠం చుట్టుపక్కల ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాల, ఆసుపత్రి తదితర ప్రాంతాలను శుభ్రం చేశారు. అధ్యాపకులు మల్లికార్జున, యోగానంద, జయణ్ణ పాల్గొన్నారు.



శ్రమదానంలో విద్యార్థులు, అధ్యాపకులు

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు యూసఫ్ ఎంపిక



మాన్వి, న్యూస్‌టుడే : స్థానిక అల్ హీరా ప్రాథమికోన్నత పాఠశాల ఏడో తరగతి విద్యార్థి షేక్ మహ్మద్ యూసఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. లింగసుగూరులో నిర్వహించిన క్రికెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈ నెల 17, 18 తేదీల్లో చిక్కోడి జిల్లా మూడలగి తాలూకాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాడు. శిక్షణ సంస్థ నిర్వాహకులు, సమాజ సేవకుడు సయ్యద్ అక్బర్ పాషా, కార్యదర్శి మౌలానా షేక్ ఫరీద్ ఉమ్రి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో సత్తాచాటాలని ఆకాంక్షించారు.

రబీ సాగుకు సన్నద్ధం



కారటగి రైతు సంపర్క కేంద్రం వద్ద శనగ విత్తనాల కోసం వచ్చిన రైతులు

కారటగి, న్యూస్‌టుడే: తాలూకాలోని తిమ్మాపుర, హాలసముద్ర, బూదగుంప, గూడూరు, మైలాపుర తదితర గ్రామాల రైతులు వర్షాధారంగా రబీ పంటకు సన్నద్ధమవుతున్నారు. స్థానిక రైతు సంపర్క కేంద్రంలో శనగ విత్తనాలు రావడంతో వాటి కొనుగోలుకు ఆయా గ్రామాల రైతులు కేంద్రానికి తరలివచ్చారు. రైతు సంపర్క కేంద్రం అధికారి ఆర్.నాగరాజ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దాదాపు నాలుగు వేల ఎకరాల్లో రైతులు ఆరుతడి పంటలు పండిస్తున్నారు. ప్రస్తుతం కేంద్రంలో శనగ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయి. 20 కిలోల శనగ విత్తనాలు సామాన్య రైతులకు రూ.1,470, దళిత, గిరిజన రైతులకు రూ.1,220 రాయితీపై ఇస్తున్నామని తెలిపారు.

ధర్మస్థల సంస్థ సేవలు అభినందనీయం



సిరుగుప్ప కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు, అధికారులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ధర్మస్థల గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని తాలూకా పంచాయతీ మాజీ అధ్యక్షుడు ఎం.గోపాల రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్.ఎ.ఎస్ కల్యాణ మండపంలో మంగళవారం ధర్మస్థల గ్రామీణ అభివృద్ధి సంస్థ, బిసి (ట్రస్ట్) సంయుక్త ఆధ్వర్యంలో తాలూకా స్థాయి పదాధికారుల సమావేశాన్ని ఇతర అతిథులు, అధికారులతో కలిసి ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పేదలు, ఆర్థికంగా వెనుకబడిన వారి సంక్షేమం, అభివృద్ధికి సంస్థ అనేక పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. కర్ణాటక గ్రామీణ బ్యాంకు ప్రాదేశిక అధికారి పి.సలీమ్ బ్యాంకు నుంచి వివిధ పథకాలతో అందిస్తున్న ఆర్థిక తోడ్పాటు, సేవలను వివరించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు కుర్చీలు పంపిణీ చేశారు. వ్యాపారి కిరణ్‌కుమార్ జైన్, మాజీ అధ్యక్షుడు శివశంకర రెడ్డి, కోటిరెడ్డి, సంస్థ ప్రాదేశిక నిర్దేశకుడు చంద్రశేఖర్, జిల్లా నిర్దేశకుడు రోహతాక్ష, తాలూకా యోజనాధికారి సుధీర్ అంగళూరు, పిర్కా అధికారి ప్రభు హిరేమఠ్ పాల్గొన్నారు.

బండరాయి పడి ముగ్గురి మృతి



బండ కింద చిక్కుకున్న మృతదేహాలు

లింగసుగూరు, మాన్వి : బండరాయి మీద పడి ఇద్దరు చిన్నారులు, ఓ యువకుడు మృతి చెందిన సంఘటన లింగసుగూరు తాలూకాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. తాలూకాలోని గౌడూరుతండాకు చెందిన మంజునాథ్ (9), వైశాలి (6) రాఘవేంద్ర (23) తల్లిదండ్రులతో కలిసి పొలానికి వెళ్లారు. గుట్టపై రాళ్ల కింద దూరి ఆటలాడుతుండగా పెద్ద బండరాయి చిన్నారుల మీద పడింది. చిన్నారులు కేకలు విన్న తల్లిదండ్రులు వచ్చి రాయిని ఎత్తే ప్రయత్నం చేశారు. మంజునాథ్, వైశాలి బండరాయి కింద చిక్కుకొని అక్కడే చనిపోయారు. తీవ్రంగా గాయపడ్డ రాఘవేంద్రను ఆసుపత్రికి తరలించగా చికిత్స ఫలించక ఆసుపత్రిలో మృతి చెందాడు. కళ్ల ఎదుటే కన్న పిల్లలు విలవిలాడుతూ చనిపోవటంతో కుటుంబ సభ్యుల ఆక్రందన ఆకాశాన్నంటింది. స్థానికులను ఈఘటన కలిచివేసింది. ఇద్దరు పిల్లలు మూడో తరగతిలో చదువుతున్నారు. రాఘవేంద్రకు ఆర్మీలో అవకాశం వచ్చింది. సైన్యంలో చేరాల్సిన యువకుడిని మృత్యువు బండరూపంలో వెంటాడింది. వీరంతా మానప్ప రాథోడ్ కుటుంబానికి చెందిన వారు. లింగసుగూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఖిద్మత్ హిరేమఠంలో రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న మహిళలు

మాన్వి, న్యూస్‌టుడే : పట్టణంలోని సంగాపూర్ ఖిద్మత్ హిరేమఠంలో దసరా మహోత్సవాన్ని పురస్కరించుకుని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీదేవి పురాణ మహామంగళోత్సవం, మహిళల రథోత్సవం ఘనంగా జరిగింది. రాయచూరు 108 సావిర దేవర సంస్థాన కిల్లే బృహన్మఠం శాంత మల్ల శివాచార్య స్వామీజీ నవరాత్రుల ప్రాముఖ్యత, పురాణ, ప్రవచన చేశారు. శ్రీదేవి విగ్రహాన్ని ఊరేగించారు. వివిధ ప్రాంతాలకు చెందిన స్వామీజీలు, ప్రముఖులు హాజరయ్యారు.

ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్



మాట్లాడుతున్న ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పోరాట సమితి సంచాలకులు హెచ్.హనుమంతప్ప, చిత్రంలో సోమశేఖర్, ఈశ్వర్ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై 30 ఏళ్లుగా చేస్తున్న పోరాటానికి సర్వోన్నత న్యాయస్థానం ఎస్సీలకు అనుకూలంగా తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుకు అనుగుణంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రిజర్వేషన్ వర్గీకరణ చేసి, దళితులకు న్యాయం చేయాలని దళిత రిజర్వేషన్ వర్గీకరణ పోరాట సమితి సంచాలకుడు హెచ్.హనుమంతప్ప కోరారు. మంగళవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అక్కడ జనాభాకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని సర్వోన్నత న్యాయస్థానం తీర్పు వెల్లడించి మూడు నెలలు గడుస్తోంది. దీనిపై నేటి వరకు ముఖ్యమంత్రి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపించారు. దళిత, వెనుకబడిన వర్గాల పేర్లు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన సిద్ధరామయ్య ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ అధిష్ఠానం ఓ సమితిని ఏర్పాటు చేసి, పరిశీలించిన తర్వాత రిజర్వేషన్ వర్గీకరణ చేయాలని నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉన్నా తమ సముదాయానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో డీసీ కార్యాలయాల ఎదుట ఆందోళన చేస్తున్నట్లు హనుమంతప్ప తెలిపారు. సంఘం సభ్యులు హుసేనప్ప, సోమశేఖర్, ఈశ్వరప్ప, రమేష్, విజయకుమార్ పాల్గొన్నారు.

వాన దెబ్బకు ముప్పుతిప్పలు


బెంగళూరు సెంట్రల్‌లో జలమయమైన రహదారి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం రాష్ట్ర రాజధాని బెంగళూరు నగరాన్ని కుదిపేసింది. ఉదయం తెలతెలవారకనే మొదలైన చినుకులు.. పొద్దుగూకినా సద్దుమణగలేదు. వివిధ ప్రాంతాల్లో వాతావరణం శాఖ అధికారులు 'ఎల్లో అలర్ట్' ప్రకటించారు. సోమవారం అర్ధరాత్రి నుంచే మొదలైన చినుకులు.. అనేక వీధులను ముంచెత్తాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి జనజీవనం స్తంభించింది. విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులపై వర్షం ప్రభావం పడింది. విద్యాలయాలకు విద్యార్థులు తడుస్తూనే వెళ్లారు. ఉద్యోగులు, కార్మికులు ఆలస్యంగా విధులకు హాజరయ్యారు. కీలకమైన 16 మార్గాల్లో సంచార రద్దీ (ట్రాఫిక్) నెలకొంది. రహదారులపై వాననీరు నిలిచిపోయిన క్రమంలో వాహనదారులు పడరాని పాట్లు పడ్డారు. అక్కడక్కడ చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. రింగ్ రోడ్డు నీటిమయమైంది. వాహనాలు గంటల తరబడి ఆగిపోయాయి. మాన్యతా టెక్‌పార్కు దారి మొత్తం పెద్ద వాగును తలపించింది. ఆ నీటి మధ్యనే ఐటీ ఉద్యోగులు ప్రయాణాలు సాగించారు. హెబ్బాళ్ రింగ్ రోడ్డు కూడలిలో సంచార రద్దీ అంచనాకందని రీతిలో వెన్నాడింది. బెంగళూరు సెంట్రల్‌లోని మెజెస్టిక్, హెడ్సన్ కూడలి, శాంతినగర, కేఆర్‌మార్కెట్‌తో పాటు ఐటీ, బీటీ సంస్థలు విస్తరించిన బెళ్లందూరు, సర్జాపుర, కోరమంగల, మడివాళ, బీటీఎం లేఔట్, జయనగర, వైట్‌ఫీల్డ్, కె.ఆర్.పురం, కల్యాణనగర విధానసౌధ, శివాజీనగర, ఫ్రేజర్‌టౌన్, జేసీనగర, మల్లేశ్వరం, బనశంకరి, విద్యారణ్యపుర, యలహంక, దాసరహళ్లిలో భారీ వర్షం కురిసింది. భవన నిర్మాణ పనులు ఎక్కడికక్కడ నిలిపివేశారు. కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది. బెంగళూరు పాలికె అధికారులు పలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో అనేక కష్టాలు తగ్గాయి. రహదారులపై నిలబడిన నీటిని బయటకు పంపేందుకు సిబ్బంది శ్రమించడం కనిపించింది. విరిగిపడిన చెట్లను, కొమ్మలను తొలగించి వాహనాల రాకపోకలకు ఆటంకాలు లేకుండా చేశారు. బెళ్లందూరు, సర్జాపుర రహదారుల్లో నీటి మడుగులు ఇబ్బంది పెట్టాయి. రాజకాలువల చుట్టు పక్కల ప్రాంతాల్లో ముప్పు ఎదురుకాకుండా పాలికె అధికారులు నిఘా వేశారు. ప్రహరీ దళాన్ని సిద్ధం చేశారు. మూడు రోజుల పాటు వానలు కొనసాగనున్న క్రమంలో పాలికె సహాయవాణి కేంద్రాలను 24 గంటలూ పనిచేసేలా ఆదేశాలిచ్చారు.


హెబ్బాళ్ నుంచి విమానాశ్రయానికి సంచరించే ఉపరితల వంతెనపై స్తంభించిన వాహనాలు


వానతాకిడికి హెబ్బాళ రింగ్‌రోడ్డులో స్తంభించిన వాహనాలు

దారులన్నీ.. గోదారులే

బెంగళూరు (యలహంక): అంతర్జాతీయ విమానాశ్రయం రహదారి అధ్వానంగా మారింది. భారీ వర్షాలకు మార్గాలన్నీ వాగులను తలపిస్తున్నాయి. మోకాలు లోతు నీరు నిలబడటంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. విమానాశ్రయానికి సంచరించే దారిలోని హుణసుమారనహళ్లి రహదారిపై వాననీరు నిలిచిపోయింది. సర్వీసు రహదారుల్లో నడవలేని పరిస్థితి. హెబ్బాళ్ నుంచి విమానాశ్రయానికి దారితీసే ఉపరితల వంతెనపై కిలోమీటర్ల వరకు గంటల తరబడి వాహనాలు స్తంభించాయి. విమాన ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. మరో సారి యలహంక కోగిలు క్రాస్‌లో ఉన్న కేంద్రీయ విహార్ అపార్ట్‌మెంట్‌లోకి నీరు చేరింది. వాహనాలు మునిగిపోయాయి. అపార్ట్‌మెంట్ వాసులు బయటకు వచ్చేందుకు ఇబ్బందులు పడ్డారు. అక్కడ ప్రజలకు పాలకులు ఇస్తున్న హామీలు నేటికీ అమలులోకి రాలేదు. కురిసిన వర్షాలకు మళ్లీ కేంద్రీయ విహార్ అపార్ట్‌మెంట్‌లోకి నీరు ప్రవహించగా అటువైపు అధికారులు కన్నెత్తి చూడలేదు. అంతర్జాతీయ స్థాయిలో ఐటీ కంపెనీలు ఉన్న మాన్యతా టెక్ పార్కు రహదారులు వాగులు మారడంతో ఐటీ ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. పార్కు సమీపంలో ఉన్న రాజకాలువ పొంగి ప్రవాహించింది. మూడు రోజుల పాటు భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. లోతట్టు ప్రదేశ నివాసులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.


చామరాజనగరలో వర్షానికి విరిగిపడిన పైకప్పు


యశ్వంతపుర- గూరగుంటపాళ్య మార్గమిలా..


కేంద్రీయ విహార్ అపార్ట్‌మెంట్ మరోసారి మునిగిందిలా..


రహదారిపై విరిగిపడిన కొమ్మలను తొలగిస్తున్న పాలికె సిబ్బంది


మాన్యతా టెక్ పార్కు రహదారి నీటిమాయం


హుణసుమారనహళ్లి రహదారిలో మోకాలు లోతులో నిలబడిన నీరు


మహాత్మాగాంధీ మార్గ్ కూడలిలో స్తంభించిన వాననీరు

యూట్యూబర్‌కు కటకటాలు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ధ్రువ సర్జా నటించిన 'మార్టిన్' సినిమా చూడవద్దంటూ ప్రచారం చేస్తున్న యూట్యూబర్ 'స్ట్రాంగ్' సుధాకర్‌ను మాదనాయకనహళ్లి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. పలు సినిమాలను కాపీ కొట్టి మార్టిన్‌ను తీశారని, దాన్ని చూడవద్దంటే ప్రచారం చేస్తున్నారని ధ్రువ్ అభిమానుల ఫిర్యాదుతో అతన్ని అరెస్టు చేశారు. ఆ వీడియోను తొలగిస్తానని చెప్పడంతో స్టేషన్ బెయిలుపై అతన్ని మంగళవారం సాయంత్రం విడుదల చేశారు.

హైదరాబాద్‌లో సంజీవ్

బీదర్: ఎమ్మెల్యే శరణు సలగర్‌కు ఆప్తుడు, భాజపా నాయకుడు సంజీవ్‌కుమార్ సుగూర సోమవారం నుంచి కనిపించకుండా పోయారు. ఆర్థిక లావాదేవీలలో నష్టాలు రావడంతో తనను కొందరు వేధిస్తున్నారని లేఖ రాసి పెట్టి వెళ్లిపోయారు. ఆయన కుటుంబ సభ్యులు బసవకల్యాణ ఠాణాలో ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆయన హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించారు. అక్కడి పోలీసుల సహకారంతో బసవకల్యాణకు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేపట్టారు.

ఎయిర్ మార్షల్ విస్తృత పర్యటన


విజయకుమార్ గార్గ్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : బెంగళూరు నగరంలోని వాయు సేన కేంద్రం (ఎయిర్‌ఫోర్స్ స్టేషన్)ను ఎయిర్ మార్షల్ విజయకుమార్ గార్గ్ మంగళవారం సందర్శించారు. ప్రధాన కార్యాలయంలోని మెయిన్‌టెనెన్స్ విభాగం చేపట్టిన వివిధ పనుల వివరాలను అధికారులు ఆయనకు వివరించారు. ఎయిర్‌ఫోర్స్ కుటుంబాల సంక్షేమ సంఘం ప్రతినిధులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని సూచించారు. వాయుసేన అధికారుల నివాస సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గగన్ విహార్‌లో ఎక్విప్‌మెంట్ డిపో నిర్వహిస్తున్న శిబిరంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను విజయకుమార్ గార్గ్ సమీక్షించారు.



అధికారులు, వారి కుటుంబ సభ్యులతో.. ఎయిర్‌మార్షల్


వాయుసేన చేపట్టిన పనుల చిత్రాలను వీక్షిస్తున్న విజయకుమార్

రంగశంకరలో కళాతరంగాలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని 'రంగశంకర' నాటకశాలలో గురువారం ప్రారంభమైన నాటకోత్సవాలు సోమవారం రాత్రితో ముగిశాయి. హొన్ను మణ్ణిన ఆట, దస్తానే అశోక్ ఓ అక్బర్ హిందూస్తానీ, ది ఫార్ పోస్ట్, మెహఫిల్ తదితర నాటకాలు, కార్యక్రమాలకు ప్రేక్షకుల నుంచి చక్కని స్పందన లభించింది. అరగంట నుంచి రెండు గంటల నిడివి ఉన్న కార్యక్రమాలలో దేశంలోని ప్రముఖ కళాకారులు పాల్గొనగా, ప్రముఖ దర్శకులు ఆయా నాటకాలకు దర్శకత్వం వహించారు.


'హొన్ను మణ్ణిన ఆట' ప్రదర్శనలో సన్నివేశం


ప్రదర్శనలో రత్నా పాఠక్ షా

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు (హాప్‌కామ్స్- కిలో.. రూ.లలో)



బీన్స్- 110
క్యారెట్- 65
బీరకాయలు- 38
క్యాబేజి- 20
కాలీఫ్లవర్(ఒక్కోటి)- 20
సొరకాయ- 35
దొండకాయలు- 30
పొట్లకాయ- 35
టమాటా(నాటు)- 80
గుమ్మడి- 45
ఆలుగడ్డ- 40
ఉల్లిగడ్డలు(మేలురకం)- 75
ఉల్లిగడ్డలు(మాములు)- 50
వెల్లుల్లి : 420
సాంబారు ఉల్లి- 120
బీట్‌రూట్- 25
వంకాయలు- 30
బెండకాయలు- 28
ముల్లంగి- 40
నిమ్మకాయలు- 270
వాషింగ్టన్ ఆపిల్ -325
సిమ్లా ఆపిల్- 145
గ్రీన్ ఆపిల్- 335
అరటి కాయలు- 54
సపోటా- 45
పైనాపిల్- 40
బొప్పాయి- 44
ఆరంజి- 70
బత్తాయి- 65

దొంగల ముఠాల ఆటకట్టు

రూ.1.22 కోట్ల ఆభరణాల జప్తు


వీపురం పోలీసులు జప్తు చేసుకున్న ఆభరణాలను పరిశీలిస్తున్న దయానంద్

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, కిటికీ కడ్డీల (గ్రిల్)ను తొలగించి దొంగతనాలకు పాల్పడుతున్న కేశవ్ పాటిల్ (32), నితిన్ ఉత్తమ్ కాళే (31) అనే వ్యక్తులను బెంగళూరు వీవీపురం ఠాణా పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వీరి నుంచి 1.22 కోట్ల విలువైన ఆభరణాలు, వజ్రాభరణాలను జప్తు చేసుకున్నారు. మహారాష్ట్రకు చెందిన నిందితులు నగరంలో క్యాబ్ డ్రైవర్లుగా పని చేస్తున్నారు. చామరాజపేటకు చెందిన ఒక వ్యాపారి ఇంట్లో వీరు ఇటీవలే దొంగతనానికి పాల్పడ్డారని నగర పోలీసు కమిషనర్ దయానంద్ వివరించారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా దాడులు నిర్వహించి నిందితులను కొల్హాపురలో అరెస్టు చేశామని చెప్పారు. నితిన్ కాళే తన వాటాగా వచ్చిన నగలను అమృతహళ్లిఠాణా పరిధిలో ఉంటున్న తన మామ మోహన్ ఇంట్లో దాచాడని గుర్తించారు. నగలను పోలీసులు జప్తు చేసుకువెళ్లిన అనంతరం అవమాన భారంతో ఆయన గతవారం ఆత్మహత్య చేసుకోవడం ప్రస్తావనార్హం.

ముగ్గురి అరెస్టు

బెంగళూరు (మల్లేశ్వరం): దుకాణాలు, ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న రాజస్థాన్‌కు చెందిన విష్ణు దేవసి, దేవసి బస్రి, నగరానికి చెందిన రాహుల్ కుమార్ అనే వ్యక్తులను సంపంగిరామనగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 1.764 కిలోల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వీరు రెండేళ్లుగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తేలింది. వీరితో పాటు పరారీలో ఉన్న మరో నలుగురు నిందితుల కోసం పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

ఆయుధాలు చూపి..

బెంగళూరు (సదాశివనగర): పిస్తోలు చూపించి, బెదిరింపులకు పాల్పడి పరారవుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని కొడిగేహళ్లి పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి ఒక కిలో బంగారు ఆభరణాలు, ఒక పిస్తోలు జప్తు చేసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు విశాఖపట్నం, ఛత్తీస్‌గఢ్ కారాగారాల్లో ఉండగా, బాడీ వారెంటుపై నగరానికి తీసుకువచ్చామని కొత్వాలు దయానంద్ తెలిపారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు కొనసాగించామని చెప్పారు.

అపార్ట్‌మెంట్లపై గురి

బెంగళూరు (మల్లేశ్వరం): అపార్ట్‌మెంట్ ఫ్లాట్లలో దొంగతనాలకు పాల్పడుతున్న కుమార్ అనే నిందితుడ్ని బెళ్లందూరు ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రూ.22.50 లక్షల విలువైన ఆభరణాలను జప్తు చేసుకున్నామని ఇన్‌స్పెక్టర్ రమేశ్ తెలిపారు. దొంగిలించిన ఆభరణాలు, తన ఇంటికి సమీపంలోని పొదల్లో దాచి పెట్టాడని గుర్తించి, జప్తు చేసుకున్నారు.


బెళ్లందూరు ఠాణా పోలీసులు జప్తు చేసుకున్న ఆభరణాలు



కొడిగేహళ్లి ఠాణా అధికారులు స్వాధీనం చేసుకున్న సొమ్ము

వైట్‌ఫీల్డ్‌లో..

బెంగళూరు (శివాజీనగర): ఇతర కుటుంబ సభ్యుల కోసం ఇంటి తాళాలను దాచి ఉంచే ప్రాంతాన్ని గుర్తించి, దొంగతనాలకు పాల్పడుతున్న ఓ నిందితుడ్ని అరెస్టు చేశామని వైట్‌ఫీల్డ్ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.10 లక్షల విలువైన ఆభరణాలు, రూ.10 వేల నగదు, ఒక బైకును జప్తు చేసుకున్నామని ఇన్‌స్పెక్టర్ గురుప్రసాద్ తెలిపారు.

సిద్ధు రాజీనామాకు ఈశ్వరప్ప పట్టు

మైసూరు, న్యూస్‌టుడే : నాపై ఆరోపణలు వస్తే తక్షణమే పదవికి రాజీనామా చేసి, విచారణకు హాజరయ్యానని మాజీ ఉపముఖ్యమంత్రి కేఎస్ ఈశ్వరప్ప గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వెంటనే పదవికి రాజీనామా చేసి లోకాయుక్త ముందు విచారణకు హాజరు కావాలని హితవు పలికారు. ఆయన మైసూరులో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రిగా అధికారంలో ఉంటే, అధికారులు విచారణ చేయడం సాధ్యం కాదన్నారు. హుబ్బళ్లిలో 2022లో జరిగిన గొడవలకు సంబంధించి కేసుల ఉపసంహరణ సరికాదన్నారు. ఒక వర్గానికి చెందిన వారిని మెప్పిస్తూ వెళితే చాముండేశ్వరి, సవదత్తి యల్లమ్మ మిమ్మల్ని క్షమించరని వ్యాఖ్యానించారు. సంఘ పరివార్‌ను విమర్శించడమే లక్ష్యంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేస్తున్న వ్యాఖ్యలు సరికాదన్నారు. సంగొళ్లి రాయణ్ణ, చెన్నమ్మ బ్రిగేడ్‌ను తిరిగి ప్రారంభించాలని ఒత్తిళ్లు వస్తున్నాయని తెలిపారు. బాగలకోటెలో మృత్యుంజయ స్వామితో కలిసి చర్చించి, సమావేశాన్ని నిర్వహించిన అనంతరం బ్రిగేడ్‌ను ప్రారంభించే అంశాన్ని పరిశీలిస్తానని తెలిపారు.

జన్యు ఆధారిత పరీక్షలతో స్పష్టంగా రోగ నిర్ధారణ

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : జన్యు ఆధారిత పరీక్షలతో సమగ్ర రోగ నిర్ధారణ చేసే ఇన్‌ఫెక్స్న్ (infexn)ను అందుబాటులోకి తీసుకు వచ్చామని హేస్టాక్ అనలిటిక్స్ సంస్థ సహ వ్యవస్థాపకుడు అనిర్బన్ ఛటర్జీ వెల్లడించారు. ఒకే పరీక్షతో శరీరంలోని బ్యాక్టీరియా, ఫంగస్, ఆర్ఎన్ఏ వైరల్ ఇన్‌ఫెక్షన్లను త్వరిత గతిన గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆయన మంగళవారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో సంస్థ ప్రతినిధి దాస్ గుప్తా కపూర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్ విధానంలోనే పలు దేశాలు రోగనిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నాయని చెప్పారు.

మతమార్పిడికి ప్రయత్నం

కలబురగి: ఈఎస్ఐ ఆసుపత్రిలో రోగులను క్రైస్తవ మతానికి మార్చేందుకు ప్రయత్నిస్తున్న వైద్య విద్యార్థి హినో డాలీచాన్‌పై కలబురగి నగర ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కేరళకు చెందిన హినో కరపత్రాలు, బైబిల్ తదితరాలను పంచుతూ, ప్రార్థనలు చేసుకోవాలని రోగులు, వారి బంధువులకు చెప్పేవాడు. ఔషధాలు, సూదిమందుతో రోగాలు తగ్గవని బోధించేవాడు. రోగులను క్రైస్తవ ధర్మంలోకి మారాలంటూ కరపత్రాలను పంచుతున్న వీడియోలు తీసి, హిందూ సంఘాలకు చెందిన కార్యకర్తలు అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

రంగయ్యన దుర్గం జలాశయం భర్తీ

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: మొళకాల్మూరు పట్టణ ప్రజలకు తాగునీరు అందించే లక్ష్యంతో తాలూకా గుండా ప్రవహించే చిన్నహగరి వాగుకు రంగయ్యన దుర్గం గ్రామం వద్ద నిర్మించిన రంగయ్యన దుర్గం జలాశయం నిండింది. ఎగువన కురుస్తున్న వర్షాలకు నీరు జలాశయంలోకి వచ్చి చేరుతోంది. దేవరాజ అరసు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1975లోనే జలాశయం నిర్మాణాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి కొనసాగిన పనులు 1999 వరకు పూర్తి కాలేదు. ఈ జలాశయం ఆనకట్ట పొడవు దాదాపు కి.మీ పొడవు గలదు. 33 అడుగుల ఎత్తైన ఈ జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 0.50 టీఎంసీలు. 6,350 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందిస్తుంది. పలు గ్రామాలకు తాగునీటినీ సరఫరా చేస్తోంది. ఈ జలాశయం తొలిసారిగా 1999లో భర్తీ అయింది. తర్వాత 2010, 2022 సంవత్సరాల్లో నిండింది. నీటి నిల్వలు లభ్యత ఉన్నప్పుడు ఈ జలాశయం నుంచి మొళకాల్మూరు పట్టణ ప్రజలకు పైపుల గుండా తాగునీరు సరఫరా చేస్తున్నారు. వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న కుండపోత వర్షాలకు రంగయ్యన దుర్గం జలాశయం భర్తీ అయింది.


గేట్ల ద్వారా అదనపు నీటిని బయటకు వదిలిన దృశ్యం

అగ్నివీరుల శిక్షణ పూర్తి


ప్రాంగణంలో కవాతు చేస్తున్న అభ్యర్థులు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : అగ్నిపథ్ పథకంలో భాగంగా పారాచూట్ రెజిమెంట్‌లో 462 మంది అగ్నివీరులు శిక్షణ పూర్తి చేసుకున్నారు. మేజర్ జనరల్ వీటీ మ్యాథ్యూ వీరి నుంచి మంగళవారం గౌరవ వందనాన్ని అందుకున్నారు. రెజిమెంట్‌లో 24 వారాల పాటు ఇచ్చిన శిక్షణ జీవితాంతం ఉపయోగపడుతుందని మ్యాథ్యూ పేర్కొన్నారు. కవాతుకు ఒడిశాకు చెందిన సుబ్రత్ కుమార్ నంద నేతృత్వం వహించారు. శిక్షణ సమయంలో ఉత్తమ ప్రతిభ చూపించిన సిద్ధేశ్ సంతోశ్, శివ తోమర, ఎండీ జియా ఉర్ రెహమాన్, సంతోశ్ కాశ్యప్, సుబ్రత్ కుమార్ నంద పతకాలు, ట్రోఫీలు అందుకున్నారు.


శిక్షణ సమయంలో ప్రతిభ ప్రదర్శించిన అభ్యర్థికి పతకాన్ని అందిస్తున్న మ్యాథ్యూ

విన్యాస పాఠాలు భళా

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : శిల్పకళ, విన్యాసాల రూపకల్పనలో ఆసక్తి ఉన్న యువత కోసం ప్రముఖ శిల్పకారుడు కల్యాణ్ రాథోడ్ బెంగళూరులో నిర్వహించిన కార్యశాలకు చక్కని స్పందన లభించింది. కోరమంగలలోని రోస్టియా ఆవరణలో 'వెన్ 90 డిగ్రీస్ ఈజ్ నాట్ ది రైట్ యాంగిల్?' పేరిట నిర్వహించిన కార్యశాలలో ఇంజినీరింగ్ విద్యార్థులు, డిజైనింగ్ రంగానికి చెందిన వృత్తినిపుణులు పాల్గొన్నారు. ప్రకృతిలో కనిపించే పలు దృశ్యాలను ఇతివృత్తంగా చేసుకుని విన్యాసాలను రూపొందించే విధానాలను ఆయన యువతకు బోధించారు. ఈ శిబిరం సోమవారం ముగిసింది.


కార్యశాలలో పాల్గొన్న యువతతో ఓ శిక్షకుడు

బెంగళూరు

•బెంగళూరు •హోసూరు

శకటాలకు బహుమతులు



సమాచారశాఖ స్తబ్ధ చిత్రం

మైసూరు, న్యూస్‌టుడే : దసరా ఉత్సవాల్లో నిర్వహించిన జంబూ సవారీలో మండ్య జిల్లా పంచాయతీ స్తబ్ధ చిత్రం మొదటి బహుమతి అందుకుంది. విశ్వగురువు బసవణ్ణ, మహాత్ముని చిత్రాలతో సమాచార శాఖ సిద్ధం చేసిన చిత్రానికి మొదటి బహుమతి, ధార్వాడ, చామరాజనగర జిల్లాలకు రెండు, మూడో బహుమతులు లభించాయి. ఉడుపి, గదగ, మైసూరు, చిక్కమగళూరు జిల్లాల శకటాలకు ప్రోత్సాహక బహుమతులు దక్కాయి. అటవీ, కార్మిక, వాక్, శ్రవణ సంస్థ, పారిశ్రామికాభివృద్ధి మండలి శాఖల శకటాలకు ప్రోత్సాహక బహుమతులు దక్కాయి

భువన హొళ్ల భరతనాట్య రంగప్రవేశం

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : ఆలాప్ స్కూల్ ఆఫ్ మ్యూజిక్ అండ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో గురుప్రీతి ప్రసాద్ శిష్యురాలు భువనహొళ్ల ఈనెల 19న ఏడీఏ రంగమందిరంలో భరతనాట్య రంగప్రవేశం చేయనుంది. మాలతీహొళ్ల, అశోక్‌కుమార్ కుమార్తె భువనాహొళ్ల. ముఖ్య అతిథులుగా నృత్య డైరెక్టర్ పార్శ్వనాథ ఎస్. ఉపాధ్యాయ, నృత్య పండితుడు ఎం.జి.సూర్యప్రసాద్ పాల్గొననున్నారు. శనివారం సాయంత్రం ఆరు గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు.

నృత్య కళాకారిణి భువనహొళ్ల ➤



హోసూరు కబుర్లు

అభివృద్ధి పనులు ప్రారంభం


తాగునీరు సరఫరా పారంభిస్తున్న మంత్రి చక్రపాణి, ఎమ్మెల్యే, కలెక్టర్

హోసూరు, న్యూస్‌టుడే : వేపనహళ్ళి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను మంగళవారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చక్రపాణి ప్రారంభించారు. శూలగిరి యూనియన్ కాళింగవరం పంచాయతీలో బీఎస్ఎన్ఎల్ సేవలను ప్రారంభించారు. వేపనహళ్ళి పంచాయతీ యూనియన్ కోడిపల్లి పంచాయతీ సీలేపల్లిలో రూ.16.76 లక్షలతో నిర్మించిన నీళ్ల ట్యాంక్‌ను ప్రారంభించారు. పెరియకోటపల్లిలో రహదారి, గుట్టపల్లిలో రేషన్‌షాపును మంత్రి ప్రారంభించారు. అక్కడే 22 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వై.ప్రకాష్, వేపనహళ్ళి మాజీ ఎమ్మెల్యే మురుగన్, కలెక్టర్ సరయు, సబ్ కలెక్టరు ప్రియాంక, ప్రాజక్ట్ ఇంజినీరు మలర్‌విజి, కాళింగవరం పంచాయతీ అధ్యక్షురాలు దుర్గాహరిబాబు, జిల్లా పంచాయతీ వైస్ ఛైర్మన్ షేక్‌రషీద్, శూలగిరి బీడీఓ కుమరేశన్, డి.ఎం.కె. నాయకులు బేరికె కె.నాగేష్, భాగ్యరాజ్, పాతకోట శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

భాజపా కార్యకర్తల శిక్షణ శిబిరం


శిక్షణ శిబిరంలో భాజపా నాయకులు

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు కార్పొరేషన్‌లోని భాజపా జిల్లా కార్యాలయంలో కార్యకర్తలకు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు ఎం.నాగరాజు అధ్యక్షత వహించారు. కోయంబత్తూరు మండల ఆర్గనైజర్ బాలకుమార్, జాతీయ కమిటీ సభ్యుడు ప్రముఖ పారిశ్రామికవేత్త బాలకృష్ణన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభ్యత్వ నమోదు ముమ్మరం చేయాలని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. కార్యక్రమంలో నాయకులు మునిరాజు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసన్, మురుగన్, శకుంతల, రాజశేఖర్, ఆనంద్, పార్తిబన్, నాగేంద్ర, లక్ష్మీపతి, మంజుళ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలల్లో కరుణానిధి విగ్రహాల స్థాపన


మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి వై.ప్రకాష్, నాయకులు

హోసూరు: తళి రోడ్డులోని చెన్నీస్ మహల్లో మంగళవారం డీఎంకే జిల్లా కార్యనిర్వాహక సభ్యుల సమావేశం జిల్లా కార్యదర్శి, హోసూరు ఎమ్మెల్యే వై. ప్రకాష్ నేతృత్వంలో జరిగింది. జిల్లా అధ్యక్షుడు యువరాజు అధ్యక్షత వహించారు. ఓటరు జాబితాలో కొత్త వారికి చేర్పించాలని కోరారు. సమావేశంలో ఇటీవల ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఉదయనిధి స్టాలిన్‌కు నాయకులు అభినందించారు. కరుణానిధి స్మారకంగ మూడు నెలల్లో హోసూరు, తళి, వేపనహళ్ళిలో విగ్రహాలు ఏర్పాటు చేస్తామని సమావేశంలో తీర్మానించారు. మేయర్ ఎస్.ఎ.సత్య, ఉప మేయర్ సి.ఆనందయ్య, సుకుమార్, ఎల్లోరమణి, మాజీ ఎమ్మెల్యే మురుగన్, నాయకులు వి.విజయకుమార్, రాము, వెంకటేష్, తిమ్మరాజు, బేరికె నాగేష్, గజేంద్రప్ప, శెంథిల్, డెంకణీకోట శ్రీనివాసన్, పూనపల్లి మంజునాథప్ప పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన కార్పొరేటర్


కాలువ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు కార్పొరేషన్ టి.వి.ఎస్.నగరు వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను వార్డు కార్పొరేటర్ చెన్నీరప్ప మంగళవారం పరిశీలించారు. కాలువ పనులు నాణ్యతగా ఉండాలని, సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అక్కడి మురుగునీటి కాలువను వెంటనే శుభ్రం చేయించడానికి కార్పొరేటర్ చర్యలు చేపట్టారు.

బాగలూరు తెలుగు మహిళ పాదయాత్ర



ప్లకార్డుతో పాదయాత్ర చేస్తున్న శివజ్యోతి

బాగలూరు (బేరికె), న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లాకు చెందిన శివజ్యోతి, భర్త ముత్తురాజు బాగలూరులోని రాజీవ్‌గాంధీ నగర్‌లో నివాసం ఉన్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. శివజ్యోతి విశ్వశాంతి కోసం ఏడేళ్లుగా వివిధ రూపాల్లో పోరాటం చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు పరిశోధన చేసి ప్రాజెక్ట్ రిపోర్టును సిద్ధం చేశానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ-మెయిల్, లేఖలు పంపినప్పటికీ స్పందన లేదన్నారు. విపత్తులు, అంటువ్యాధుల నుంచి మానవజాతిని కాపాడుకోవాలన్నారు. బాగలూరు నుంచి హోసూరు జాతీయ రహదారిలో చెన్నైకు పాదయాత్ర చేపట్టానని, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను స్వయంగా కలిసి తాను సిద్ధం చేసిన ప్రాజెక్ట్ రిపోర్టులు అందజేస్తానని శివజ్యోతి తెలిపారు. వర్షాలు కురుస్తున్నా ఒంటరిగా పాదయాత్ర చేస్తున్నందున పోలీసులు రక్షణ కల్పించాలని, స్థానికులు, సామాజిక కార్యకర్తలు సహకరించాలని శివజ్యోతి కోరారు.

వాల్మీకి జయంతిని విజయవంతం చేయాలి

పావగడ, న్యూస్‌టుడే : విశ్వకవి మహర్షి వాల్మీకి జయంతిని విజయవంతం చేయాలని తహసీల్దార్ డి.ఎన్.వరదరాజు తెలిపారు. పట్టణం కుమారస్వామి కాలనీలోని వాల్మీకి దేవాలయం వద్ద 17న ఉదయం 8 గంటలకు మహర్షికి వాల్మీకి సంఘాల నాయకులు, ప్రజలు పూజలాచరించిన అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో అధికారికంగా వాల్మీకి జయంతి నిర్వహిస్తారన్నారు. అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

'ఆధ్యాత్మిక స్తోత్ర సంగమ' పుస్తకం విడుదల


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రచయిత్రి శోభా వెంకట్ రచించిన స్తోత్ర సంగమ పుస్తకాన్ని నగరంలోని రాజరాజేశ్వరి ఆలయ కైలాస్ ఆశ్రమ మఠాధిపతి జయేంద్రపురి మహాస్వామి ఆవిష్కరించారు. ఈసందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ పిల్లలు స్తోత్రాలు పఠించే విధానం మళ్లీ తీసుకురావాల్సి ఉందన్నారు. అందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంస్కృత పండితుడు వ్యాసంకెరె ప్రభంజనాచార్య, కర్ణాటక బ్రాహ్మణ అభివృద్ధి మండలి అధ్యక్షుడు అసగోడ జయసింహ, బ్రెయిన్స్ ఆసుపత్రి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎన్.కె.వెంకటరమణ, డాక్టర్ కృష్ణకొల్హార్ కులకర్ణి, సంపాదకుడు ఎన్.భారతి తదితరులు పాల్గొన్నారు.

వర్షాలొస్తున్నాయ్..అప్రమత్తంగా ఉందాం


ఆగిన బస్సును తోస్తున్న కార్మికులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగరంలో నిరంతరం వర్షాలు కురుస్తున్నందువల్ల అధికారులు చర్యలకు సన్నద్ధులు కావాలని పాలికె చీఫ్ కమిషనర్ తుషార్‌గిరినాథ్ ఆదేశించారు. మంగళవారం ఇక్కడ పాలికె ప్రధాన కార్యాలయంలో ఆయన అన్ని విభాగాల ప్రత్యేక కమిషనర్లు, సంయుక్త కమిషనర్లు, చీఫ్ ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సోమవారం అర్ధ రాత్రి నుంచి నిరంతరంగా వర్షం కురుస్తోందని, ఆయా ప్రాంతాలు.. ప్రధానంగా ముంపు ప్రదేశాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షం కారణంగా ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాలని తెలిపారు. ముంపు ప్రదేశాలపై నిఘా వేయాలని, సమస్య తలెత్తితే స్థానికులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. రహదారుల్లో నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని, వాహనదారులు ఇబ్బందులు పడకుండా చూడాలని, రహదారుల్లో పడిన వాననీరు నేరుగా కాలువల్లోకి ప్రవహించే విధంగా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. పాలికె సహాయవాణి కేంద్రాలకు వచ్చే ఫిర్యాదులకు తక్షణం స్పందించాలన్నారు. రాజకాలువల్లో నీరు సాఫీగా ప్రవహించే విధంగా చూడాలని, పూడిక ఉండే తొలగించాలని తెలిపారు. ప్రమాదకరమైన చెట్లు, కొమ్మలు తొలగించాలని, కొమ్మలు విరిగి పడితే తక్షణం స్పందించి తొలగించేందుకు ప్రయత్నించాలన్నారు. ప్రజలు సాయం కోసం 1533 నెంబరుకు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక కమిషనర్లు మునిశ్ మౌద్గిల్, సురళ్కర్ వికాస్ కిశోర్, డాక్టర్ హరీశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


వర్షం నుంచి తప్పించుకోవాలంటూ బస్సు ఎక్కాల్సిందే

అంటువ్యాధులు పొంచి ఉన్నాయ్..

నగరంలో అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉన్నట్లు పాలికె వైద్యాధికారులు నగర ప్రజలను హెచ్చరిస్తున్నారు. నిరంతరం కురుస్తున్న వర్షాలకు విషజ్వరాలతో పాటు అతిసార వ్యాధులు వ్యాపించవచ్చన్నారు. వృద్ధులు, పిల్లలు, గర్భిణులు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వ్యక్తులు ఇళ్లకు పరిమితం కావాలని, బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. బయటకు వస్తే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు వేడి చేసి తాగాలని, వేడి ఆహార పదార్థాలను భుజించాలని, వీధుల్లో విక్రయించే ఆహార పదార్థాల జోలికి వెళ్లవద్దన్నారు. జ్వరం, దగ్గు, జలుబులతో పాటు అతిసార వ్యాధికి గురైతే తక్షణం సమీపంలోని ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకోవాలని సూచించారు. డెంగీ, గున్యా, మలేరియా తదితర విషజ్వరాలు పొంచి ఉన్నాయని, వర్షం కురుస్తున్నందున వ్యాధులు విజృంభించే అవకాశాలు ఉన్నట్లు అధికారులు హెచ్చరించారు.


మల్లేశ్వరం మైదానంలో నిలిచిన నీరు

పాలికె సహాయవాణి కేంద్రాలు

బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం బెంగళూరు నగరంపై పడటంతో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించి నగరవాసులను అప్రమత్తం చేసింది. వర్షం కురిసే సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరిగితే తమకు సమాచారం అందించాలని పాలికె అధికారులు నగర వాసులకు విజ్ఞప్తి చేశారు. పాలికె సహాయవాణి కేంద్రాల ఫోన్ల నెంబర్లను వెల్లడించారు. పాలికె టోల్‌ఫ్రీ సహాయవాణి 1533, పాలికె కేంద్ర కార్యాలయం : 080-22660000, 080-22975595, 080-22221188, వాట్సాప్ 9480685700. తూర్పు విభాగం : 9480685702, 080-22975803, పడమటి విభాగం : 9480685703, 080-23561692, 080-23463366, దక్షిణ విభాగం : 9480685704, 080-26566362, 080-22975703, మహదేవపుర-9480685706, 080-28512300, బొమ్మనహళ్లి- 9480685707, 080-25735642, 080-25732447, యలహంక- 9480685705, 7022664419, 080-23636671, 080-22975936. ఆర్‌ఆర్‌నగర-9480685708, 080-28601851, దాసరహళ్లి-9480685709, 080-28394909.

రాజకీయం కోసమే భాజపా ఆందోళన

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : భాజపా అధికారంలో ఉన్నప్పుడు పీఎఫ్ఐ, ఎస్‌డీపీ కార్యకర్తలపై బనాయించిన కేసులు ఉపసహరించుకున్నారని, రాజకీయ లబ్ధికోసం హుబ్బళ్లి సంఘటనను ఉపయోగించుకుంటున్నారని రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి ఆరోపించారు. మంగళవారం ఇక్కడ కాంగ్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపా అధికారంలో ఉండగా ఉపసంహరించుకున్న కేసుల వివరాలను ఆయన విడుదల చేశారు. యడియూరప్ప అధికారంలో ఉండగా 385 క్రిమినల్ కేసులను వెనక్కి తీసుకున్నారని, వాటిలో 182 కేసులు మతఘర్షణలు, రెచ్చకొట్టే ప్రసంగాలు, గోవధ కేసులు ఉన్నట్లు తెలిపారు. రెండు వేల మంది నిందితులను కేసుల నుంచి తప్పించారని, వారిలో వంద మంది మతఘర్షణల కేసులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఆ సమయంలో బసవరాజబొమ్మై హోం మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకున్న 43 కేసులు కన్నడపర, రైతులు భూమి భుక్తి కోసం నీటి కోసం చేపట్టిన పోరాటాల సమయంలో వారిపై బనాయించిన కేసులను ఉపసంహరించుకున్నట్లు వివరించారు. అందులో ఒకటి మాత్రమే హుబ్బళ్లి ఘటనకు సంబంధించినదని వివరించారు. రాజకీయం కోసమే కేసుల ఉపసంహరణపై భాజపా ఆందోళన చేపట్టిందని మంత్రి మండిపడ్డారు.


గొడుగులతో వెళుతున్న విద్యార్థినులు

తుమకూరులో అస్తవ్యస్తం

తుమకూరు, న్యూస్‌టుడే : తుమకూరు జిల్లాలో మంగళవారం కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షంతో ప్రజలు, వ్యాపారులు, ప్రయాణికులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆకాశంలో మబ్బులు కమ్ముకొన్నాయి. వానతుంపర్లు ప్రారంభమై జోరు వానలు కురిశాయి. ప్రజలు ఇంటి నుంచి బయటికి రావడానికి వెనుకంజ వేస్తున్నారు. పొలాలు వర్షం నీటితో నిండిపోయాయి. పుణె-చెన్నై జాతీయ రహదారిలో ట్రాఫిక్ స్థంభించిపోయింది. ఐదు రోజులు వర్షం వస్తుందని జిల్లా యంత్రాంగం ఆరంజ్, ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

మహాత్మా.. మన్నించు



బాపూ చిత్రం వద్దే వ్యర్థాల గుట్ట

పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మహాత్ముని పిలుపును గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పథకాన్ని జారీలోకి తీసుకొచ్చింది. బెంగళూరు పాలికె కూడా స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తూ వ్యర్థాలను వదిలి వెళుతున్న వారిని గుర్తించేందుకు మార్షల్స్‌ను రంగంలోకి దించింది. బ్లాక్‌స్పాట్లను గుర్తించి అక్కడ ముగ్గులు వేయడం, దేవుని బొమ్మలను గోడలపై గీయించింది. మరికొన్ని చోట్ల మహాత్ముని చిత్రాలతో స్వచ్ఛ బెంగళూరు మనందరి బాధ్యత అని రాయించింది. ఒక మురుగు కాలువలో తీసిన బురదను కార్మికులు ఇలా మల్లేశ్వరంలోని పాదచారి మార్గంలో వదిలి వెళ్లిపోయారు. ఈ చిత్రం స్వచ్ఛ భారత్ పనితీరుకు అద్దం పడుతోంది. **- బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే**

మహిళల ఫుట్‌బాల్ జట్టు కెప్టెన్‌గా అఫ్రీన్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : పశ్చిమ బెంగాల్ నోడియాలో ఈనెల 19 నుంచి రాజమాత ట్రోఫీ 29వ జాతీయ సీనియర్ మహిళల ఫుట్‌బాల్ పోటీలో పాల్గొంటున్న కర్ణాటక జట్టుకు అఫ్రీన్‌పీర్‌భై కెప్టెన్‌గా ఎంపికైనట్టు కర్ణాటక ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి ఎం.కుమార్ మంగళవారం తెలిపారు. ఐదు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలో రాష్ట్ర జట్టును ప్రకటించారు. రివికా రామ్‌జీ-వైస్‌కెప్టెన్, అరుణీ సింగ్, ధనుశ్రీ, ఐశ్వర్య (గోల్‌కీపర్లు), తన్వీ నాయర్, అభాకుడలే, రుతుశ్రీ నందన్, అనన్య, అద్వీక, ఎం.ఐశ్వర్య, అరుషీ, బి.అర్పిత, ఇ.జయశ్రీ, మోనాలీసా, మైత్రేయి పాలసముద్రం, కె.యు.స్ఫూర్తి, డి.జననీ, ఎం.మానస, భవ్యా వి.సంజన్, హేమా, తరుణశ్రీరై ప్రాతినిధ్యం వహిస్తారు.

నగరంలో ఈనాడు

✦ ఉదయం 10 గంటలకు బెంగళూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం జీకేవీకే ఆవరణలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి ప్రారంభిస్తారు. ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి కె.హెచ్.మునియప్ప, ఎమ్మెల్యే శరత్ బచ్చేగౌడ, ఉప కులపతి డాక్టర్ ఎస్.వి.సురేష్ తదితరులు పాల్గొంటారు.

✦ ఉదయం : 10.30 గంటలకు టీకే హళ్లి జలాశయం వద్ద బెంగళూరు నగరంలోని 110 గ్రామాలకు కావేరి ఐదో స్టేజి ద్వారా తాగునీరు సరఫరా పథకాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు కలిసి ప్రారంభిస్తారు.

✦ ఉదయం 11 గంటలకు చామరాజపేట-వెంకటరమణ మురికివాడవాసులు 518 మందికి భూహక్కు పత్రాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని గృహనిర్మాణ శాఖ మంత్రి జమీర్‌అహ్మద్ ఖాన్ ప్రారంభిస్తారు.

- న్యూస్‌టుడే, బెంగళూరు (యశ్వంతపుర)

దివ్యాంగ మహిళల క్రికెట్ శిబిరం ప్రారంభం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : ప్రపంచకప్ దివ్యాంగ మహిళల క్రికెట్ పోటీల నేపథ్యంలో నగరంలోని తిరుమేనహళ్లి ధణిసంద్ర ప్రసిద్ధి స్పోర్ట్స్ వేదికపై జాతీయ జట్టు శిక్షణ శిబిరాన్ని మహిళా క్రికెటర్ రాజేశ్వరి గాయక్వాడ్ మంగళవారం ప్రారంభించారు. 2022లో భారత దివ్యాంగుల మహిళల క్రికెట్‌కు ఆమె రాయబారిగా వ్యవహరించారు. శిబిరంలో పాల్గొన్న వారికి కిట్లను పంపిణీ చేశారు. మహిళా క్రికెటర్లకు ఎన్‌టీటీ, డాటా, గ్లోబల్ డిజిటల్ బిజినెస్, ఐటీ సేవలు ఆర్థికంగా అండగా నిలిచినందుకు సమర్థనం ట్రస్టు స్థాపకుడు జి.కె.మహంతేష్ కృతజ్ఞతలు తెలిపారు. బెంగళూరుతో పాటు చెన్నైలో శిబిరం కార్యక్రమాలు జరగనున్నాయని ఆయన వెల్లడించారు.



దివ్యాంగ క్రికెటర్‌కు కిట్ అందిస్తున్న రాజేశ్వరి గాయక్వాడ్


కేంద్ర మంత్రి గడ్కరీతో సోమణ్ణ, తదితరులు

నితిన్ గడ్కరీకి సోమణ్ణ అభినందనలు

తుమకూరు, న్యూస్‌టుడే : తుమకూరు జిల్లాలో శిర నుంచి మధుగిరి తాలూకా బైరేనహళ్లి వరకు 52 కిలోమీటర్ల రహదారి పనులకు వెయ్యి కోట్లు రిజర్వు చేసిన కేంద్ర రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీని దిల్లీలో కేంద్ర మంత్రి సోమణ్ణ కలిసి అభినందనలు తెలిపారు. నాలుగు వరుసల రహదారి అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించినట్లు సోమణ్ణ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. తుమకూరు-శివమొగ్గ జాతీయ రహదారి తుమకూరు-మల్లసంద్ర బైపాస్ నిర్మాణం విషయాన్ని గడ్కరీ దృష్టికి తెచ్చారు. బైపాస్ నిర్మాణంతో తుమకూరు నగరంలోని ట్రాఫిక్ సమస్య నియంత్రణతో పాటు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.


ఉపాధ్యాయులను సత్కరించిన ప్రముఖులు

హెసరగట్టలో విద్యా సదస్సు ప్రారంభం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : నగరంలోని హెసరగట్టలోని ఇండోగ్లోబ్ విద్యాసంస్థ, సూర్య ఫౌండేషన్, రాష్ట్ర ఉపాధ్యాయుల ప్రతిభా పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి విద్యా సదస్సు మంగళవారం ప్రారంభమైంది. సదస్సులో ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ఇండోగ్లోబ్ అధ్యక్షుడు టి.ఎం.గౌడ, కార్యదర్శి ఎస్.బి.సంగీత, ముఖ్య అతిథులు చేతన్‌రామ్, సినీనటుడు గండసీ సదానందస్వామి, మహేష్, సోమేష్, ఏజీఎస్ సంస్థాపకులు వినయ్‌కుమార్, దీలీప్‌కుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

తొలి టెస్ట్ మ్యాచ్ జరుగుతుందా

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : చిన్నస్వామి క్రీడాప్రాంగణంలో బుధవారం నుంచి భారత-న్యూజిలాండ్ జట్ల మధ్య తొలి టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగిస్తుందా..అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి ఎడతెగక వర్షం కురుస్తోంది. వాతవరణం శాఖ ఇంకా మూడు రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని ప్రకటించింది. వర్షం వచ్చినా స్టేడియంలో వాననీటిని తొలగించేందుకు ఆధునిక సౌకర్యం ఉన్నా పోటీ సునాయసంగా కొనసాగతుందో లేదో అనే అనుమానం అభిమానులను వీడిస్తోంది. మ్యాచ్ వీక్షించేందుకు ఇప్పటికే టికెట్ల అమ్మకాలు జరిగాయి.

చేనేత ఉత్సవ్ ప్రారంభం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : హస్తకళాకారులు, చేనేతలను ప్రోత్సహించేందుకు గ్రాండ్ ఫ్లీ మార్కెట్ చిత్రకళా పరిషత్తులో ఏర్పాటు చేసిన 'బెంగళూరు ఉత్సవ్'ను రూపదర్శి, నటి భూమిశెట్టి ప్రారంభించారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి కళాకారులు తయారుచేసిన ఉత్పత్తులు, వస్త్రాలు, కృత్రిమ ఆభరణాలు, గృహాలంకార ఉత్పత్తులు, దారు, లోహ శిల్పాలు, చెన్నపట్టణ బొమ్మలు తదితరాలను వివిధ స్టాళ్లలో విక్రయానికి ఉంచారు. ఈ నెల 27వ తేదీ వరకు ప్రదర్శన కొనసాగనుంది.


చీరను ప్రదర్శిస్తున్న భూమిశెట్టి

పంచాయతీ సభ్యుడు గోవిందప్ప మృతి


గోవిందప్ప

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని కన్నమేడి గ్రామ పంచాయతీ సభ్యుడు కిలార్లహళ్ళి గ్రామానికి చెందిన టి.గోవిందప్ప (56) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. కొన్నేళ్ళుగా గ్రామ పంచాయతీ సభ్యుడిగా ప్రజలకు సేవలందించి గుర్తింపు పొందారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గోవిందప్ప మృతికి గ్రామ పంచాయతీ పీడీవో రాఘవేంద్ర, అధ్యక్షురాలు వెంకటలక్ష్మమ్మ రామకృష్ణ, సభ్యులు, కిలార్లహళ్ళి పరిధిలోని నాయకులు, ప్రజలు సంతాపం తెలిపారు.

ఆ ట్యాంక్ నీరు మాకొద్దు బాబోయ్

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని గుజ్జనీడు గ్రామ పంచాయతీ పరిధిలోని దవడబెట్ట, దవడబెట్ట తాండాలో శిథిలావస్థకు చేరిన పాత ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు రంగులు వేసి జేజేఎం పథకం ద్వారా తాగునీటిని సరఫరా చేయడానికి ప్రయత్నిస్తున్న అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చాలా ఏళ్ల క్రితం నిర్మించిన ట్యాంక్ ద్వారా మూడేళ్ల పాటు నీటి సరఫరా చేసి ఆపేశారని, సిమెంట్ పెచ్చులూడి, ఇనుప కడ్డీలు ఊడి శిథిలావస్థకు చేరుకొందని గ్రామస్తులు పేర్కొన్నారు. పైపులు తుప్పుపట్టడంతో బాగున్న పైపుల ద్వారా నీటిని వదులుతున్నారన్నారు. అలాంటి ట్యాంక్‌కు ఇపుడు రంగులు వేసి ఇంటింటికీ కొళాయి పథకం కింద నీరు సరఫరా చేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్న తీరును గ్రామస్థులు వ్యతిరేకిస్తున్నారు. నూతన ట్యాంక్ నిర్మించి తాగునీరు సరఫరా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


టాంక్‌కు రంగేసిన అధికారులు



దంజినాయక : కొన్నేళ్ళ క్రితం నిర్మించిన పాత నీటి ట్యాంక్ ద్వారా నీటిని సరఫరా చేయాలనుకోవడం దారుణం. అపుడో..ఇపుడో పడిపోయే టాంక్ నుంచి నీరు వదలడం ప్రజలను మోసం చేయడమే.



సిద్ధలింగప్ప : ప్రస్తుతం నీటి పైపులు తుప్పుపట్టి పాడయ్యాయి. వాటిని మార్చకుండా.. ట్యాంక్‌కు మరమ్మతులు చేయకుండా రంగులు వేసి జనాలను మోసం చేస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నారు.



మంజుల : చాలా ఏళ్లుగా మూలపడి శిథిలమైన పాత నీటి టాంక్‌కు రంగులతో అలంకరించి అందులోకి నీటిని వదిలి ప్రజలకు సరఫరా చేయాలనుకోవడం హేయమైన చర్య. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రజలను నిలువునా మోసం చేస్తున్నారు. ఉన్నతాధికారులు గ్రామంలో పర్యటించి చర్యలు తీసుకోవాలి.

ఉజ్జీవన్ బ్యాంక్‌లో విదేశీ మారకం సేవలు

బెంగళూరు (యశ్వంతపుర) : ఆర్‌బీఐ అనుమతితో విదేశీ మారకం, విదేశీ కరెన్సీ కొనుగోలు, విదేశీ వినిమయం మార్కెట్ తదితర వాటిల్లో ప్రవేశించినట్లు ఉజ్జీవన్ చిన్నతరహా ఆర్థిక బ్యాంక్ ఎస్‌ఎఫ్‌బీ ఎండీ సంజీవ్ నౌటియాల్ తెలిపారు. తమ బ్యాంక్ అంతర్జాతీయ స్థాయిలో ఆర్థిక సేవలు అందించేందుకు ఆర్‌బీఐ నుంచి అన్ని రకాల అనుమతులు పొందినట్లు తెలిపారు. విదేశాల్లో ఉన్న భారతీయులు తమ బ్యాంక్ ద్వారా నగదు మార్పిడి, డిపాజిట్ చేయవచ్చని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

బళ్ళారి

•బళ్ళారి •రాయచూరు

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీకి యూసఫ్ ఎంపిక


షేక్ మహ్మద్ యూసఫ్

మాన్వి, న్యూస్‌టుడే : స్థానిక అల్ హీరా ప్రాథమికోన్నత పాఠశాల ఏడో తరగతి విద్యార్థి షేక్ మహ్మద్ యూసఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపి కయ్యాడు. లింగసుగూరులో నిర్వహించిన క్రికెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరి చాడు. ఈ నెల 17, 18 తేదీల్లో చిక్కోడి జిల్లా మూడలగి తాలూకాలో నిర్వ హించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాడు. శిక్షణ సంస్థ నిర్వాహకులు, సమాజ సేవకుడు సయ్యద్ అక్బర్ పాషా, కార్యదర్శి మౌలానా షేక్ ఫరీద్ ఉమ్రి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో సత్తాచాటాలని ఆకాంక్షించారు.

ఖిద్మత్ హిరేమఠంలో రథోత్సవం


రథోత్సవంలో మహిళలు

మాన్వి, న్యూస్‌టుడే : పట్టణంలోని సంగాపూర్ ఖిద్మత్ హిరేమ ఠంలో దసరా మహోత్సవాన్ని పురస్కరించుకుని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీదేవి పురాణం మహామంగళోత్సవం, మహిళల రథో త్సవం ఘనంగా జరిగింది. రాయచూరు 108 సావిర దేవర సంస్థాన కిల్లె బృహన్మఠం శాంతమల్ల శివాచార్య స్వామీజీ నవరాత్రుల ప్రాము ఖ్యత, పురాణ, ప్రవచన చేశారు. శ్రీదేవి విగ్రహాన్ని ఊరేగించారు. వివిధ ప్రాంతాలకు చెందిన స్వామీజీలు, ప్రముఖులు హాజరయ్యారు.

యోధుడికి అపూర్వ స్వాగతం


ఊరేగింపుగా వస్తున్న వెంకటేశ్

రాయచూరు, న్యూస్‌టుడే : బీఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్‌గా సేవలందించిన యోధుడికి దక్షిణ గౌరవం ఇది. దేశ సరిహద్దుల్లో సుదర్ఘ కాలం కాపలా కాసిన వెంకటేశ్ ఇటీవ ఇటీవల పదవీ విరమణ చేశారు. మంగళవారం స్వస్థలం రాయచూరుకు విచ్చేసిన ఆయనకు అపూర్వ స్వాగతం లభిం చింది. నగరంలోని రైల్వేస్టేషన్‌లో దిగిన ఆయనను పలు సమాజ ముఖ్యులు, శ్రేయోభిలాషులు, మిత్రులు సాదరంగా ఆహ్వానించారు. పూల మాలలు వేసి సత్కరించారు. అనంతరం టాప్ లేని జీపులో ఎక్కించి స్టేషన్, అంబేడ్కర్ కూడళ్లు, బస్టాండ్, టీసీపాలిటీ మీదుగా జహీరాబాద్‌లోని ఇంటి వరకు ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ ఇటీవ మాట్లాడుతూ మిలటరీ, బీఎస్ఎఫ్‌లో 15 ఏళ్లు పనిచేసిన తర్వాత చాలా మంది స్వచ్ఛంద విరమణ చేస్తారు, భరతమాత సేవలో తరలించాలనే తపనతో 34 ఏళ్ల విధులు నిర్వహించినట్లు వివరించారు. ఎడతె రపి లేని వానలు, పడిపోయిన ఉష్ణోగ్రతలు, ఈదురు గాలుల మధ్య కఠిన పరిస్థితుల్లో సేవలందించినందుకే డిప్యూటీ కమాండెంట్ స్థాయికి చేరుకున్నట్లు వివరించారు. ఈ ప్రాంత యువకులు సైన్యంలో చేరేందుకు అర్హత సాధించలేక పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. పట్టుదల ఉంటే అవకాశం తప్పక లభిస్తుందని తెలిపారు. ఆసక్తి ఉన్న యువత తనను సంప్రదిస్తే సరైన మార్గదర్శనం చేస్తానని హామీ ఇచ్చారు.

వరుణ.. విజృంభణ

- శుక్రవారం వరకు దంచుడే
- బెంగళూరుకు మహాముప్పు


ఐటీ, బీటీ కేంద్రాల మాన్యత టెక్‌పార్కు ముంగిట పోటెత్తుతున్న వాననీటి వరద

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో అల్పపీడనం, అరేబియా సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం ఉదయం వరకు 11 జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఈవానలకు బెంగళూరు తడిసి ముద్దె ముక్కిరిబిక్కిరవుతోంది. దక్షిణ కన్నడ, ఉత్తర కన్నడ, ఉడుపి, బెంగళూరు, బెంగళూరు గ్రామీణం, చిక్కమగళూరు, కొడగు, కోలారు, రామనగర, శివ మొగ్గ, తుమకూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. చామరాజనగ రలో ఎల్లో అలర్ట్ కొనసాగుతుండగా, నేడు, రేపు (బుధ, గురు) ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది. చిక్కబళ్లాపుర, రామనగర, కోలారు, కొడగు, బెళ గావి, ధార్వాడ, గదగ జిల్లాల్లో గురు, శుక్రవారాలకు ఎల్లో అలర్ట్‌ను ప్రకటిం చారు. హావేరి, హాసన జిల్లాల్లోను బారీవర్షాలు కొనసాగనున్నాయి. చామ రాజనగర జిల్లా గుండ్లుపేట తాలూకా బేగూరు సమీపంలోని కమరహళ్లిలో చెరువు నిండి, గట్టు తెగింది. చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు చేరగా, పంపు సెట్లలో ఎక్కువ నీరు వస్తుందని రైతులు హర్షాన్ని వ్యక్తం చేశారు. బేగూ రులో ఇద్దరి ఇళ్ల గోడలు, పైకప్పు కూలాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. నంజనగూడు తాలూకా దేవీరమ్మహళ్లి పరిధిలోని మల్లిగమ్మ అనే మహిళ ఇల్లు కూలిపోయింది. అంతకు ముందే ఇంట్లో ఉంటున్న ఏడుగురు బయటకు వచ్చి ఉండడంతో వారి ప్రాణాలు దక్కాయి. ఇంట్లోని నిత్యావసరాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు దెబ్బతిన్నాయి. హావేరి సమీపంలోని కనకాపుర గ్రామం వద్ద ఎగువ తుంగ కాలువ కట్ట తెగడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లోని పొలాల్లోకి నీరు చేరు తుంది. మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, వేరుసెనగ పంటలు దెబ్బతిన్నాయి. ఉడుపి, మంగళూరుల్లోని బీచ్‌లలోకి పర్యాటకుల ప్రవేశాన్ని తాత్కాలికంగా రద్దు చేశారు. కొలువులు, నదుల సమీపంలోకి వెళ్లే ఉంటున్న వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ఆయా జిల్లాల పాలన యంత్రాంగం ప్రకటించింది. వచ్చే సోమ వారం వరకు ఇతర జిల్లా లలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి డాక్టర్ ఎన్.పునీయరసన్ తెలిపారు.


బెంగళూరు సెంట్రల్‌లో మోకాలిలోతు నీటిలో వెళుతున్న వాహనాలు

ఉద్యాననగరిలోనూ...

ఉద్యాననగరిలో సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు పలు అండ ర్‌పాస్‌లలో నీరు చేరుకుంది. విమానాశ్రయానికి వెళ్లే మార్గంలోని హుణస మారనహళ్లి రహదారి చెరువులా మారింది. కొడిగేహళ్లి అండర్‌పాస్‌లో ఐదు అడుగుల ఎత్తున నీరు నిండింది. అందులో చిక్కుకున్న టీటీ వాహనాన్ని మంగళవారం మధ్యాహ్నం బయటకు తీశారు. వాహనాల పొగ గొట్టాల్లోకి వర్షం నీరు వెళడంతో పలు చోట్ల వాటిని తోసుకువెళుతూ కనిపించారు. ప్రధాన కూడళ్లలో వాహన రద్దీ నెలకొంది. బీఎంటీసీ బస్సు ఇలానే నిలిచి పోవడంతో వర్క్‌షాపు నుంచి వచ్చిన సిబ్బంది దాన్ని కొంత దూరం తోసు కువెళ్లారు. మైసూరు రోడ్డులో ఒక కారు అదుపు తప్పి మూడు పల్టీలు కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో ఒకరు తీవ్రంగా గాయప డ్డారు. అతన్ని రామనగర ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. నగరంలో ఇటీవలే రహదారుల మరమ్మతులు పూర్తయ్యాయి. భారీ వర్షంతో కొన్ని చోట్ల తారు కొట్టుకుపోయింది. కొన్ని చోట్ల చెట్లు, కొమ్మలు విరిగి పడడంతో విద్యుత్తు తీగలు తెగిపోయాయి. పలు ప్రాంతాల్లో అంతర్జాల సమస్యలు ఎదురయ్యారు. వర్షాలతో ఉద్యాననగరి మరింత చల్లగా మారింది.


విల్సన్‌గార్డెన్‌లో రోడ్డుకు అడ్డంగా పడిపోయిన చెట్టు

‘ఆన్‌లైన్ జూదాలను నిషేధించాలి’


విలేకర్లతో మాట్లాడుతున్న కొండప్ప, తదితరులు

రాయచూరు, న్యూస్‌టుడే : ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్ వెబ్‌సైట్లను నిషేధించాలని నమ్మ కర్ణాటక సేన జిల్లా అధ్యక్షుడు కె.కొండప్ప కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. వీటిలో ఆడి ఎంతో మంది ఆర్థికంగా నష్టపోతు న్నారని, ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన మంగళవారం పత్రికా భవన్‌లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. దురలవాట్లతో కొందరు సర్వం పోగొట్టుకుని కుటుంబాలను వీధి పడేశారని బాధపడ్డారు. చరవాణిలో యాప్‌లను సులభంగా డౌన్ చేసుకునే అవకాశమున్నందున చిన్నారులు, విద్యార్థులు, యువత వాటికి ఆకర్షితులై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వాపోయారు. అనధీకృత వెబ్‌సైట్ల వల్ల మోసపోయిన ఘట నలు జరిగాయని గుర్తు చేశారు. నిర్వాహకులపై కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. ప్రభుత్వాలు వాటిని నిషేధించాలని పోరాటాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. సమావేశంలో సేన ప్రతినిధులు ఎం.ఎస్.వెంకటేష్, మహేశ్ పాటిల్, విజయ్, రామకృష్ణ, వీరేశ్ జలగార పాల్గొన్నారు.

‘తాగునీటి పథకాలు పూర్తి చేయాలి’


శిబిరంలో ప్రసంగిస్తున్న శశికాంత్

రాయచూరు, న్యూస్‌టుడే : రాయచూరు, యాదగిరి జిల్లాల్లో జలజీవన్ మిషన్ పథకం పనులను శరవేగంతో పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ ఉప కార్యదర్శి శశికాంత్ శివపూర అధికారులకు సూచించారు. తాగునీటి సమ స్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఈ పథ కాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లా పంచాయతీ, గ్రామీణ తాగునీటి-పారిశుద్ధ్య విభాగం, కర్ణాటక సుస్థిర తాగునీటి సరఫరా యోజన సంయుక్తంగా రాయచూరులోని ఒక ప్రైవేట్ హోటల్ సభాప్రాంగణంలో జలజీవన్ పథకంపై నాలుగు రోజుల శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశాయి. ఉప కార్యదర్శి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ రెండూ వెనుకబడిన జిల్లాలైనందున ప్రత్యేక చొరవ తీసుకోవాల న్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే జడ్పీ ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ఈఈ వినోద్ కుమార్ గుప్తా, జిల్లా ప్రణాళిక వ్యవస్థాపకుడు బసవరాజ్ గలగిన్, హెచ్ఆర్‌డీ జగదీష్ తదితరులు హాజరయ్యారు.

వసతి నిలయాల్లో మౌలిక వసతులు కల్పించాలి


అధికారికి వినతి పత్రం ఇస్తున్న ప్రతినిధి

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లాలోని వసతి నిలయాల్లో మౌలిక వసతులను కల్పించాలని ‘భారత క్రాంతి కారి యువజన ఒక్కూట’ జిల్లా యంత్రాంగంపై ఒత్తిడి చేసింది. ఈ మేరకు మంగళవారం జిల్లా ప్రతినిధులు అజీజ్ జాగీర్దార్, నిరంజన కుమార్, రవిచంద్ర, యల్లప్ప జిల్లా పాలనాధికారి కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేశారు. సమస్యలను ఏకరవు పెట్టారు. వంట గదులు అపరిశుభ్రతగా ఉన్నాయని, రుచిగా భోజనం వండలేదని, తాగునీరు అందుబాటులో లేదని, గ్రంథాలయాల్లో అరకొ రగా పుస్తకాలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. పరుపులు చిరిగి పోయా యని, సీసీ కెమెరాలు పనిచేయని పరిస్థితి ఉందని వివరించారు. పూర్వ విద్యార్థులు వసతి నిలయాల్లో తిష్టవేసి విద్యార్థులపై దౌర్జన్యం చేస్తున్నా రని తెలిపారు. వీటిన్నటినీ వార్డెన్ల దృష్టికి తీసుకెళ్లారని, అధికారులు స్పందించక ఎందుకు మౌనంగా ఉంటున్నారో తెలియలేదన్నారు. జిల్లా పాలనాధికారి ఆకస్మికంగా తనిఖీ చేయాలని, ఇబ్బందులను తెలుసుకు నేందుకు విద్యార్థులతో చర్చించాలని ప్రతినిధులు కోరారు.

వైభవంగా కల్మఠ దసరా మహోత్సవం


ఊరేగింపులో ఎమ్మెల్యే నాయక్, స్వామీజీలు


కలశాలతో తరలివచ్చిన మహిళలు

మాన్వి, న్యూస్‌టుడే : పట్టణంలోని ముక్తగుచ్ఛ బృహన్మఠ కల్మఠ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వ హించారు. స్థానిక చౌడేశ్వరి దేవాలయం వద్ద పూజలు చేసి దసరా ఉత్సవాన్ని నీలోగల్‌మఠం పంచాక్షరి శివాచార్య స్వామీజీ ప్రారంభించారు. కల్మఠం నుంచి రజితమూర్తి భువనేశ్వరి విగ్ర హాన్ని పట్టణంలోని వివిధ కూడళ్ల మీదుగా ఊరేగించారు. బిచ్చాలి సంస్థానమఠం గజలక్ష్మి ఏనుగుపై బాలదేవిలను ఊరేగిం చారు. కుంభ కలశాలతో వేలాదిగా మహిళలు, యువతులు తర లివచ్చారు. విద్యార్థుల వేషధారణలు, స్తబ్ధ చిత్రాలు ఆకట్టుకు న్నాయి. కోలాటం, డొళ్లు కుణిత, నందికోలు కుణిత, వీరగాసె నృత్యాలు ఆకర్షించాయి. ఎమ్మెల్యే హంపయ్యనాయక్, సర్వమత పెద్దలు, విరూపాక్ష పండితారాధ్య స్వామీజీ, అభినవ శాంతమల్లస్వా మీజీ, సయ్యద్ సజ్జద్ మత్వాలే, రాజా రామచంద్రనాయక్, వివిధ పార్టీల ప్రముఖులు, సంఘ సంస్థల, శిక్షణ సంస్థల నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు, కల్మఠం భక్తులు పాల్గొన్నారు.

వేధిస్తున్న భర్తపై చర్యలు తీసుకోండి


పాత్రికేయులకు వివరిస్తున్న అమృత

రాయచూరు, న్యూస్‌టుడే : ‘నాలుగేళ్ల క్రితం మాన్వి జెస్కాంలో పని చేస్తున్న గురురాజ దొరైతో తనకు వివాహమైంది. మూడేళ్లు బాగానే చూసుకున్నారు. కొంత కాలంగా తీవ్రంగా వేధిస్తున్నారు. ఇతడిపై పోలీస్‌ఠాణాలో కేసు నమోదు చేసినా, మహిళా కమిషన్‌కు, జెస్కాం ఎండీకి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని’ బాధితురాలు అమృతా వాపోయారు. ఆమె మంగళవారం పత్రికా భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అతని ముందు భార్య అనారోగ్యంతో చని పోవడంతో తనను రెండో పెళ్లి చేసుకున్నారని తెలిపారు. ఏడాదిగా ఆయన వింతగా ప్రవర్తిస్తున్నారన్నారు. మూడో పెళ్లి చేసుకునేందుకు ప్రయత్నిస్తే చట్ట పరంగానే అడ్డుకున్నానన్నారు. గత నెల జెస్కాం కార్యాలయంలో తనపై ఎనిమిది మంది దాడి చేయగా.. మాన్వి ఠాణాలో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తన భర్తపై పోలీసులు, జెస్కాం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

బోళబండప్ప సేవలు అపారం


ఉపన్యసిస్తున్న అధ్యక్షుడు అర్జున్

రాయచూరు, న్యూస్‌టుడే : దివంగత బోళబండప్ప సాహిత్య రంగానికి ఎనలేని కృషి చేశారని రాష్ట్ర దళిత సాహిత్య పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ అర్జున్ గోళసంగి కొని యాడారు. ఇతడి సాహిత్య సాధనల గురించి ఆసక్తులు పుస్తకాలు రాస్తే ముద్రించేందుకు పరిషత్ సిద్ధంగా ఉందని తెలిపారు. దళిత సాహిత్య పరిషత్ సంస్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయచూరు, గదగ్ జిల్లాల సాహిత్య పరిషత్‌లు సంయుక్తంగా మంగళవారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం భవనంలో ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. అధ్యక్షత వహించిన అర్జున్ మాట్లాడుతూ రాయచూరులో నిర్వహించనున్న పరిషత్ సమ్మేళనంలో బోళబండి రాసిన పుస్తకాలను మరో సారి విడుదల చేస్తా మని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు తాయప్ప మర్చటాల్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ధర్మా వతి నాయక్, ఆయా తాలూకాల అధ్యక్షులు డాక్టర్ హుస్సేనప్ప, అమరేశ్, ఆర్.కె.ఈరణ్ణ, నాగేశ్, శ్యామ్ ఇరగబెరా, సాహితీవేత్తలు బాబు భండారిగల్, ఆంజనేయ, ఈరణ్ణ పాల్గొన్నారు.

ఉద్యోగ పోటీ పరీక్షలపై 20న సదస్సు


పాత్రికేయులకు వివరిస్తున్న బాబురావు

రాయచూరు, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఉద్యోగ నియామకాలు, పోటీ పరీక్ష లకు ఎలా సిద్ధం కావాలనే అంశంపై నిరుద్యోగులు, యువతకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 20న స్థానిక రంగమందిరంలో ఉచిత సదస్సును నిర్వహిస్తున్నామని ఎస్‌కేఆఎస్ పారా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బాబురావు వెల్లడించారు. ఆయన మంగళవారం పత్రికా భవన్‌లో విలేకరుల గోష్ఠిలో మాట్లాడారు. కల్యాణ కర్ణాటక కెరియర్ అకాడమీ (రాయచూరు), కుమారనా యక్ అభివృద్ధి పర అభిమానుల బృందం సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటీవల 53 వేల ఉద్యోగాల భర్తీకి నోటి ఫికేషన్ విడుదల, తొలిసారిగా కన్నడ మాధ్యమంలో పరీక్ష రాసేం దుకు అవకాశం కల్పించిన విష యాన్ని తెలియజేస్తామని వివరిం చారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగే సదస్సును జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రణాళికా బద్ధంగా కష్టపడి చదివితే ఉద్యోగం సాధించే అవకాశాలు ఉన్నాయని వివరించారు. సమావేశంలో విద్యావేత్తలు విశ్వనాథ్, హనుమంత నాయక్, శరణప్ప పాల్గొన్నారు.

దొంగల ముఠాల ఆటకట్టు

రూ.1.22 కోట్ల ఆభరణాల జప్తు


వీవీపురం పోలీసులు జప్తు చేసుకున్న ఆభరణాలను పరిశీలిస్తున్న దయానంద్

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే: తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, కిటికీ కడ్డీల (గ్రిల్)ను తొలగించి దొంగ తనాలకు పాల్పడుతున్న కేశవ్ పాటిల్ (32), నితిన్ ఉత్తమ్ కాళే (31) అనే వ్యక్తులను బెంగళూరు వీవీ పురం ఠాణా పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వీరి నుంచి 1.22 కోట్ల విలువైన ఆభర ణాలు, వజ్రాభరణాలను జప్తు చేసుకున్నారు. మహారాష్ట్రకు చెందిన నింది తులు నగరంలో క్యాబ్ డ్రైవర్లుగా పని చేస్తున్నారు. చామరాజపేటకు చెందిన ఒక వ్యాపారి ఇంట్లో వీరు ఇటీవలే దొంగతనానికి పాల్పడ్డారని నగర పోలీసు కమిషనర్ దయానంద్ వివరించారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా దాడులు నిర్వహించి నిందితులను కొల్హాపురలో అరెస్టు చేశా మని చెప్పారు. నితిన్ కాళే తన వాటాగా వచ్చిన నగలను అమృతహళ్లి ఠాణా పరిధిలో ఉంటున్న తన మామ మోహన్ ఇంట్లో దాచాడని గుర్తిం చారు. నగలను పోలీసులు జప్తు చేసుకువెళ్లిన అనంతరం అవమాన భారంతో ఆయన గతవారం ఆత్మహత్య చేసుకోవడం ప్రస్తావనార్హం.

అపార్ట్‌మెంట్లపై గురి

బెంగళూరు (మల్లేశ్వరం): అపార్ట్‌మెంట్ ఫ్లాట్లలో దొంగతనాలకు పాల్ప డుతున్న కుమార్ అనే నిందితుడ్ని బెళ్లందూరు ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రూ.22.50 లక్షల విలువైన ఆభరణాలను జప్తు చేసు కున్నామని ఇన్‌స్పెక్టర్ రమేశ్ తెలిపారు. దొంగిలించిన ఆభరణాలు, తన ఇంటికి సమీపంలోని పొదల్లో దాచి పెట్టాడని గుర్తించి, జప్తు చేసుకున్నారు.

వైట్‌ఫీల్డ్‌లో..

బెంగళూరు (శివాజీనగర): ఇతర కుటుంబ సభ్యుల కోసం ఇంటి తాళాలను దాచి ఉంచే ప్రాంతాన్ని గుర్తించి, దొంగతనాలకు పాల్పడుతున్న ఓ నిందితుడ్ని అరెస్టు చేశామని వైట్‌ఫీల్డ్ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.10 లక్షల విలువైన ఆరణాలు, రూ.10 వేల నగదు, ఒక బైకును జప్తు చేసుకున్నామని ఇన్‌స్పెక్టర్ గురుప్రసాద్ తెలిపారు.


ప్రాంగణంలో కవాతు చేస్తున్న అభ్యర్థులు

‘అగ్నివీరుల’ శిక్షణ పూర్తి

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : అగ్నిపథ్ పథకంలో భాగంగా పారాచూట్ రెజిమెంట్‌లో 462 మంది అగ్నివీరులు శిక్షణ పూర్తి చేసుకున్నారు. మేజర్ జనరల్ వీటీ మ్యాథ్యూ వీరి నుంచి మంగళవారం గౌరవ వందనాన్ని అందుకున్నారు. రెజిమెంట్‌లో 24 వారాల పాటు ఇచ్చిన శిక్షణ జీవితాంతం ఉపయోగపడుతుందని మ్యాథ్యూ పేర్కొ న్నారు. కవాతుకు ఒడిశాకు చెందిన సుబ్రత్ కుమార్ నంద నేతృత్వం వహించారు. శిక్షణ సమయంలో ఉత్తమ ప్రతిభ చూపించిన సిద్దేశ్ సంతోశ్, శివ తోమర, ఎండీ జియా ఉర్ రెహమాన్, సంతోశ్ కాశ్యప్, సుబ్రత్ కుమార్ నంద పతకాలు, ట్రోఫీలు అందుకున్నారు.

బండరాయి పడి ముగ్గురి మృతి


బండ కింద చిక్కుకున్న మృతదేహాలు

లింగసుగూరు, మాన్వి : బండ రాయి మీద పడి ఇద్దరు చిన్నా రులు, ఓ యువకుడు మృతి చెందిన సంఘటన లింగసుగూరు తాలూకాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. తాలూకాలోని గౌడూరుతండాకు చెందిన మంజునాథ్ (9), వైశాలి (6) రాఘవేంద్ర (23) తల్లిదండ్రులతో కలిసి చేన్లోకి వెళ్లారు. గుట్టపై రాళ్ల కింద దూరి ఆటలాడుతుండగా పెద్ద బండరాయి చిన్నారుల మీద పడింది. చిన్నారులు కేకలు విన్న తల్లిదండ్రులు వచ్చి రాయిని ఎత్తే ప్రయత్నం చేశారు. మంజునాథ్, వైశాలి బండరాయి కింద చిక్కుకొని అక్కడే చనిపో యారు. తీవ్రంగా గాయపడ్డ రాఘవేంద్రను ఆసుపత్రికి తరలించగా చికిత్స ఫలించక ఆసుపత్రిలో మృతి చెందాడు. కళ్ల ఎదుటే కన్న పిల్లలు విలవి లాడుతూ చనిపోవటంతో కుటుంబ సభ్యుల ఆక్రందన ఆకాశాన్నంటింది. స్థానికులను ఈఘటన కలిచివేసింది. ఇద్దరు పిల్లలు మూడో తరగతిలో చదువుతున్నారు. రాఘవేంద్రకు ఆర్మీలో అవకాశం వచ్చింది. సైన్యంలో చేరాల్సిన యువకుడిని మృత్యువు బండరూపంలో వెంటాడింది. వీరంతా మానప్ప రాథోడ్ కుటుంబానికి చెందిన వారు. లింగసుగూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

దొంగల అరెస్టు

బెంగళూరు (మల్లేశ్వరం) : దుకాణాలు, ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న రాజ స్థాన్‌కు చెందిన విష్ణు దేవసి, దేవసి బస్రి, నగరానికి చెందిన రాహుల్ కుమార్ అనే వ్యక్తులను సంపంగిరా మనగర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 1.764 కిలోల ఆభరణాలను స్వాధీనం చేసుకు న్నారు. వీరు రెండేళ్లుగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తేలింది. వీరితో పాటు పరారీలో ఉన్న మరో నలుగురు నిందితుల కోసం పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

ఆయుధాలు చూపి..

బెంగళూరు (సదాశివనగర) : పిస్తోలు చూపించి, బెది రింపులకు పాల్పడి పరారవుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని కొడిగేహళ్లి పోలీసులు తెలిపారు. నింది తుల నుంచి ఒక కిలో బంగారు ఆభరణాలు, ఒక పిస్తోలు జప్తు చేసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు విశాఖ పట్నం, చత్తీస్‌గఢ్ కారాగారాల్లో ఉండగా, బాడీ వారెం టుపై నగరానికి తీసుకువచ్చామని కొత్వాలు దయానంద్ తెలిపారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నా రని, వారి కోసం గాలింపు కొనసాగించామని చెప్పారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

15-10-2024 (ఉ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1631.95	1614.11
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	45,287	1125
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	45,891	9,134
నీటి నిల్వ (టి.ఎం.సి)	101.578	46.336
గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు)	వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు	

బస్సు ఢీకొని పాదచారి దుర్మరణం

రాయచూరు : రాయచూరు తాలూకా వైటీపీఎస్‌కు దగ్గర, హైదరాబాద్ రహదారిలో మంగళవారం వేకువజామున జరిగిన రహదారి ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందారు. మృతుడిని నాగప్ప (65)గా గుర్తించారు. వాయువ్య కర్ణాటక విభాగం బస్సు దాండోలి నుంచి శక్తినగర్ వైపు వెళుతూ వాయు విహారం చేస్తున్న నాగప్పను ఢీకొట్టింది. తీవ్రగాయాలైన వృద్ధుడు ఘటనా స్థలంలోనే ప్రాణాలు వదిలారు. రాయచూరు గ్రామీణ ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆదివారం ఇదే రహదారిలో లారీ ఢీకొని బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరూ మరణించిన విషయం తెలిసిందే.

అత్యాచారం కేసులో మునిరత్నకు ఊరట

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : అత్యాచారం, కొందరు యువతులు, మహిళ లతో ‘హనీట్రాప్’ తెగించిన ఆరోపణలతో అరెస్టయిన మాజీ మంత్రి, రాజరాజేశ్వరిన గర ఎమ్మెల్యే మునిరత్న (భాజపా)కు మంగ ళవారం బెయిలు మంజూరైంది. చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానంలో న్యాయమూర్తి సంతోశ్ గజానన భట్ ఆయనకు షరతు లతో కూడిన బెయిలు మంజూరు చేస్తు న్నట్లు మంగళవారం ప్రకటించారు. ఇదే కేసులో సహనిందితులు కిరణ కుమార్, లోహిత్ కుమార్, మంజునాథ్‌కు ఇప్పటికే న్యాయస్థానం బెయిలు మంజూరు చేసిన విషయం తెలిసిందే.